


# PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 39, పేజీలు - 08

ఆదివారం, జులై 13, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక HYDERABAD




## 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో తొలిసారి మహిళా రెస్క్యూ బృందం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెగువ మగవారికే సొంతం కాదని, తమలోనూ ఆ సత్తా ఉందని సింగరేణి వనితలు చెబుతున్నారు. 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణిలో పలువురు మహిళలు తొలి

2లో..

## విదేశీ డిగ్రీలతో అప్పులపాలు కావొద్దు

- నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవంలో సీజేఐ గవాయ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బి.ఆర్.

2లో..

## ట్రెండింగ్ పేజీకి వీడ్కోలు పలుకుతున్న యూట్యూబ్

2015లో ట్రెండింగ్ పేజీని తీసుకువచ్చిన యూట్యూబ్




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రముఖ వీడియో షేరింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ తన ట్రెండింగ్ పేజీని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. 2015లో ప్రారంభమైన ఈ ట్రెండింగ్ పేజీ, వైరల్ వీడియోలు, బ్రేకింగ్ న్యూస్, మరియు టాప్ మ్యూజిక్ రిలీజ్‌లను హైలైట్ చేసేందుకు

2లో..

# 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ అజెండా కావాలి

## - బీసీలకు 42% రేజర్వేషన్లు కాంగ్రెస్ విజయమన్న సీఎం రేవంత్

- 100 ఏళ్ల ఆకాంక్ష నెరవేరింది
- కులగణనకు రాహుల్ గాంధీ మాటే ప్రేరణ
- బీజేపీపై విమర్శలు, కేసీఆర్ ప్రభుత్వంపై ఎదురుదాడి
- నా నిబద్ధతపై ఎవరూ ప్రశ్నించలేరన్న ముఖ్యమంత్రి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందన వస్తోంది. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఇతర నేతలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం.నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బీసీలు చాలాకాలంగా ఎదురుచూస్తున్న రిజర్వేషన్ల కలను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చింది. ఇది ఒక్క రాష్ట్రానికి మాత్రమే కాదు దేశానికి మార్గదర్శకంగా నిలుస్తుంది," అన్నారు. రాహుల్ గాంధీ మాట తమకు శిలాశాసనమని, ఆయన చెప్పిన విధంగానే కులగణనను పూర్తి చేశామని స్పష్టం చేశారు.

రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కులగణనను స్పష్టంగా ప్రకటించారని, ఆ ప్రకటన ఆధారంగానే తెలంగాణ రాష్ట్రంలో ఏడాదిలోనే పారదర్శకంగా కులగణనను పూర్తి చేశామని చెప్పారు. ఫిబ్రవరి 4న సామాజిక న్యాయ దినోత్సవంగా ప్రకటించిన విషయాన్ని కూడా ఆయన గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీకి చిత్తశుద్ధి లేదని సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. "బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాల్సింది కేంద్ర బీజేపీ ప్రభుత్వమే. మోదీ స్థానంలో రాహుల్ గాంధీ ఉంటే 48 గంటల్లోనే ఇది సాధ్యమవుతుంది," అంటూ విమర్శలు గుప్పించారు. తమ ముందస్తు నిర్ణయాలను అడ్డుకునేందుకు కేసీఆర్ తన మంత్రులను తమపై ఉసిగొలిపుతున్నారని ఆరోపించారు.

"గతంలో పంచాయతీరాజ్ చట్టంలో రిజర్వేషన్లపై 50 శాతం హద్దు పెట్టింది కేసీఆర్ ప్రభుత్వం. ఇప్పుడు మేమే ఆ నిబంధనను సవరించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాం," అని సీఎం వివరించారు. రిజర్వేషన్లపై ఎవరైనా కోర్టుకు వెళితే, ఢిల్లీ నుంచి అత్యుత్తమ న్యాయవాదులను నియమిస్తామని హామీ ఇచ్చారు. "ముందుగా ఎవరు వ్యతిరేకిస్తే వారిని సామాజికంగా బహిష్కరించాలి. నేను అర్ధరాత్రి అయినా కేబినెట్ మీటింగ్ పెట్టేందుకు సిద్ధం," అని చెప్పారు. ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీల ఎంపీలతో కలిసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బీసీ రిజర్వేషన్ల అవసరాన్ని వివరించనున్నట్లు తెలిపారు. "ఇది తెలంగాణ ఉద్యమం కాదు, జాతీయ ఉద్యమంగా మారాలి. 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లే ప్రధాన అజెండా కావాలి," అంటూ రేవంత్ స్పష్టం చేశారు.

## అప్పుడే పైలట్లపై విమర్శలొద్దు

## - ఎయిరిండియా ఫ్లైట్ రిపోర్ట్ పై రామ్మోహన్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** గత నెలలో గుజరాత్ లోని అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు నుంచి లండన్ కు బయలుదేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ విమానం 717 ఐదు నిమిషాల్లోనే కుప్పకూలిన ఘటనపై విచారణ కమిటీ తొలి నివేదిక ఇవాళ బయటికి వచ్చింది.

ఇందులో పైలట్లు ఇంజన్ కు ఆయిల్ పంపే స్విచ్ ఆఫ్ అయి ఉండటాన్ని గమనించి తిరిగి దాన్ని ఆన్ చేసే లోపే ప్రమాదం జరిగిపోయినట్లు నివేదిక తేల్చింది. ఈ నేపథ్యంలో పైలట్లపై విమర్శలు వచ్చాయి. వీటిపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. బయటికి వచ్చిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాద విచారణ నివేదికపై మనం ఎటువంటి నిర్ధారణలకు రాకూడదని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. మనకు ప్రపంచంలోనే అత్యంత అద్భుతమైన పైలట్లు, సిబ్బంది ఉన్నారని తాను నమ్ముతున్నట్లు

2లో..

# మొన్న రాజాసింగ్.. నేడు లక్ష్మణ్

## తెలంగాణ బీజేపీలో ఏం జరుగుతోంది.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీజేపీ అంటేనే క్రమశిక్షణ గల పార్టీ. అధికారం కోసం, పదవుల కోసం కాకుండా సిద్ధాంతం కోసం పనిచేసే కార్యకర్తలు ఉంటారు. కానీ, మోదీ ప్రధాని అయ్యాక దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఇందుకోసం బీజేపీ వివిధ పార్టీల్లోని కీలక నాయకులను చేర్చుకుంది. దీంతో పార్టీ సిద్ధాంతం పక్కకుపోయింది. దీంతో పాత కొత్తల కలయిక కొన్ని రాష్ట్రాల్లో పార్టీకి ఇబ్బందిగా మారుతోంది. తెలంగాణలో కూడా అదే పరిస్థితి నెలకొంది. ఇందుకు మొన్న రాజీసింగ్, ఈ రోజు లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలే నిదర్శనం. తెలంగాణలో 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీజేపీ బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిగా చేస్తామని హామీ ఇచ్చింది. ప్రధా మోదీ స్వయంగా ప్రకటించారు. ఈ ప్రకటన రాజకీయ చర్చకు దారితీసింది. ఈ క్రమంలో తాజాగా బీజేపీ నేత కె.లక్ష్మణ్, ఇతర రాష్ట్రాల్లో బీసీలను ముఖ్యమంత్రులుగా నియమించిన

2లో..

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గౌరవించుకున్నపుడే అభివృద్ధి

### ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్‌తో రేవంత్ రెడ్డి భేటీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని జుబ్లీహిల్స్‌లో గల తన నివాసంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ ఎస్. మహేంద్ర దేవ్‌తో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లే అంశంపై ఈ సందర్భంగా వారు చర్చలు జరిపారు.

2లో..

# అమరావతిలో ఏం జరుగుతోంది.?



## భూ సమీకరణపైన భిన్నాభిప్రాయాలు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** అమరావతి నిర్మాణం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. నిధుల సమీకరణ నిర్దేశిత లక్ష్యం మేరకు నిర్మాణాల దిశగా అడుగులు వేస్తోంది. రాజధానిలో కొత్త భవనాల డిజైన్లు నిర్మాణాల పైన నిర్ణయం తీసుకున్నారు. కాగా, ఇప్పటికే ప్రపంచ బ్యాంకు - ఏడీబీ తో పాటుగా హడ్కో నుంచి ఏపీ రాజధాని కోసం నిధుల సమీకరణ జరుగుతోంది. మరింతగా కేంద్రం నుంచి సహకారం ప్రభుత్వం ఆశిస్తోంది. ఇక రెండో విడత భూ సమీకరణ పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో ఇప్పుడు ఢిల్లీ పర్యటన వేళ చంద్రబాబు అమరావతి పై కీలక చర్చలు చేయనున్నారు.

### కొత్త లక్ష్యాలు

అమరావతి నిర్మాణాల పైన ప్రభుత్వం దశల వారీగా పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేసింది. ఇదే సమయంలో రాజధానికి ఎక్కడా నిధుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇక అమరావతి "ఐకానిక్" వారధి నిర్మాణ అంచనా వ్యయం 2602.46 కోట్ల రూపాయలుగా తెలు స్తోంది. అదే విధంగా ఇంటర్నల్ రింగ్ రోడ్ అంచనా

2లో..

## మీరు ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలి

2లో..

- కవితకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్న




## హామీలు గాలికొదిలారా.?

### - కాంగ్రెస్‌పై కవిత పోస్ట్‌కార్డుల యుద్ధం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బస్తీ మే సవాల్ అంటాడు.. మరుసటి రోజే పరార్ అవుతాడు" అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట మీద నిలబడే నేత కాదని అన్నారు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కాకునూరులో స్థానిక మహిళలతో కలిసి కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి ఎమ్మెల్సీ కవిత పోస్ట్ కార్డులు పోస్ట్ చేశారు. అక్కడ ముందుగా రాజ్యాంగ నిర్మాత బీఆర్

2లో..

# తెలంగాణలో రేషన్ కార్డుల పండగ

## - సోమవారం నుంచి కొత్త కార్డులు పంపిణీ




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం సిద్ధమైంది. సోమవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణి కార్యక్రమం స్టార్ట్ అవుతుంది. చాలా కాలంగా కొత్త రేషన్ కార్డుల కోసం చూస్తున్న వారికి ఇది నిజంగానే శుభవార్త. తెలంగాణలో కొత్తగా రెండున్నర లక్షల కొత్త కార్డులు పంపిణీ చేయనుంది ప్రభుత్వం. అంటే పదకొండున్నర లక్షల మందికి లబ్ధిచేకూరనుంది. ఈ కొత్త రేషన్ కార్డులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో

2లో..

# 15, 16వ తేదీల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీ టూర్

## - ప్రధాని మోదీతో భేటీ ఉంటుందా.?



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15,16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్రమాలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతోన్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర గ్రాంట్లపై సీఎం వారితో చర్చించనున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ,

2లో..

## రాష్ట్రంలో చంద్రబాబు నిరంకుశ పాలన సాగుతోంది

### - చట్టప్రకారం నిరసనలు తెలిపినా అక్రమ కేసులు ఎదుర్కోవాల్సివస్తోందని వ్యాఖ్య



**అమరావతి (ప్రశ్న న్యూస్)** కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలను పోలీసు వ్యవస్థను అడ్డు పెట్టుకుని నులిమేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామికమైన ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని అన్నారు. చంద్రబాబు నిరంకుశ పాలనలో ప్రజల హక్కులు అణచివేయబడుతున్నాయని దుయ్యబట్టారు. చట్టానికి లోబడి నిరసనలు తెలిపినా అక్రమ కేసులు ఎదుర్కోవాల్సి

2లో..

## 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో
# తొలిసారి మహిళా రెస్క్యూ బృందం

మహిళా రెస్క్యూ బృందంగా శిక్షణ పొందారు. సింగరేణిలో ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా సేవలు అందించేలా ఈ మహిళలు సన్నద్ధమయ్యారు. బొగ్గు బావిలోకి నీరు వచ్చినా, విషవాయువు వ్యాపించినా, లేదా ఇతర విపత్కర పరిస్థితులు తలెత్తినా వీరు సేవలు అందించనున్నారు. 13 మంది యువతులకు సింగరేణి యాజమాన్యం శిక్షణ ఇచ్చింది. వీరు 14 రోజుల పాటు కఠోర శిక్షణ పొందారు. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం సింగరేణి సీఎండీ వారికి ధృవీకరణ పత్రాలను అందజేశారు.

# విదేశీ డిగ్రీలతో అప్పులపాలు కావొద్దు

గవాయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నరసింహ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ యూనివర్సిటీ ఛాన్సలర్ జస్టిస్ సుజయ్ పాల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీజేఐ గవాయ్ తన ప్రసంగంలో న్యాయరంగంలోకి ప్రవేశిస్తున్న యువ న్యాయవాదులకు మరియు విద్యార్థులకు కీలక సలహాలు ఇచ్చారు. విదేశీ డిగ్రీల కోసం అప్పులు చేయవద్దని న్యాయ విద్యార్థులను మరియు వారి కుటుంబాలను ఆయన హెచ్చరించారు, భారతదేశం నాణ్యమైన న్యాయ విద్యను అందిస్తుందని నొక్కి చెప్పారు. విదేశీ డిగ్రీలు ప్రతిభను పెంచుతాయనేది అపోహ అని, ఒకరి ప్రతిభ వారి పని ద్వారా నిరూపించుకోవాలని ఆయన అన్నారు. విదేశీ డిగ్రీల కోసం కుటుంబాలపై అప్పుల భారం మోపవద్దని ఆయన సూచించారు. న్యాయ వృత్తిలో అంకితభావం మరియు ప్రజాసేవ యొక్క ప్రాముఖ్యతను కూడా ఆయన నొక్కి చెప్పారు. ఇక, నేడు న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను కూడా సీజేఐ గవాయ్ తన ప్రసంగంలో హైలైట్ చేశారు, భారతదేశం వివిధ న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొంటుందని, న్యాయవాదులు మరియు న్యాయసేవలో ఉన్నవారు అందరి మాటలను జాగ్రత్తగా వినడం చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో కృత్రిమ మేధస్సు (ఏఐ)ని ఉపయోగించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, దీనిని సరిగ్గా ఉపయోగించుకుంటే తీర్పులను వేగంగా అందించడంలో సహాయపడుతుందని సీజేఐ తెలిపారు.

## ట్రెండింగ్ పేజీకి వీడ్కోలు పలుకుతున్న యూట్యూబ్

ఒక కేంద్ర స్థానంగా ఉండేది. దాదాపు దశాబ్ద కాలం పాటు వినియోగదారులకు ట్రెండింగ్ కంటెంట్‌ను అందించిన ఈ ఫీచర్ కు జూలై 21 నుంచి అధికారికంగా వీడ్కోలు పలకనున్నారు. ఈ నిర్ణయం వినియోగదారుల వీక్షణ అలవాట్లలో వచ్చిన మార్పులు మరియు ప్లాట్‌ఫామ్ యొక్క అభివృద్ధికి అనుగుణంగా తీసుకున్నామని యూట్యూబ్ వెల్లడించింది. యూట్యూబ్ ట్రెండింగ్ పేజీ ఒకప్పుడు యూజర్లకు ప్లాట్‌ఫామ్‌లో జనాదరణ పొందిన కంటెంట్‌ను తెలుసుకునేందుకు ఓ మెయిన్ డెస్టినేషన్ గా ఉండేది. ఈ పేజీలో వీడియోలు అన్ని వర్గాల నుంచి, ముఖ్యంగా హై క్లిక్ రేట్‌తో ఉన్నవి పొందుపరిచేవారు. అయితే, గత కొన్ని సంవత్సరాలలో వినియోగదారుల అలవాట్లు మారాయి. యూట్యూబ్ అధునాతన రికమెండేషన్ అల్గారిథమ్‌లు హోమ్‌పేజీల ద్వారా ట్రెండింగ్ కంటెంట్‌ను నేరుగా అందిస్తున్నాయి, దీంతో ట్రెండింగ్ పేజీ యొక్క అవసరం తగ్గిపోయింది. వినియోగదారులు ఇప్పుడు షార్ట్స్, కమ్యూనిటీ పోస్ట్‌లు, మరియు సెర్చ్ సజెషన్స్ ద్వారా ట్రెండ్‌లను కనుగొంటున్నారు. ఈ నేపథ్యంలో ట్రెండింగ్ పేజీ స్థానంలో, యూట్యూబ్ చార్ట్స్ మరియు కస్టమైజ్ చేసిన రికమెండేషన్‌లపై దృష్టి సారించనుంది. ఈ చార్ట్స్ విభాగాల వారీగా ట్రెండింగ్ కంటెంట్‌ను అందిస్తాయి. ఇది వినియోగదారులకు మరింత నిర్దిష్టమైన కంటెంట్ డిస్కవరీ అనుభవాన్ని అందిస్తుంది. అదనంగా, క్రియేటర్‌లకు సహాయం చేసేందుకు యూట్యూబ్ స్టూడియోలోని ఇన్‌స్పిరేషన్ ట్యాబ్ వంటి ఫీచర్‌లు కొనసాగుతాయి. ఇవి కొత్త ట్రెండ్‌లను గుర్తించడంలో సహాయపడతాయి. కొత్త క్రియేటర్‌లను ప్రోత్సహించేందుకు 'హైప్' ఫీచర్ వంటి కొత్త టూల్స్‌ను కూడా యూట్యూబ్ పరిచయం చేస్తోంది.

# తెలంగాణలో రేషన్ కార్డుల పండగ

ప్రజలకు అందజేయనున్నారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, మంత్రుల సమక్షంలో పంపిణీ ప్రక్రియ ప్రారంభమవుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత జరుగుతున్న అతి పెద్ద కార్డుల పంపిణీ కార్యక్రమం. ఇప్పటి వరకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చింది లేదు.పదేళ్ల నుంచి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో ఈసారి భారీగానే దరఖాస్తులు వచ్చాయి. వాటిని జిల్లా స్థాయిలో సమీక్షించి అర్హుల వడపోత చేపట్టారు. అర్హులైన వారికి మాత్రమే రేషన్ కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకున్నారు. తెలంగాణలో నివాసం, ఆదాయ స్థాయి, కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ లింక్ వంటి అంశాలు పరిగణలోకి తీసుకున్నారు. ఇప్పటి వరకు రేషన్ కార్డులపై పురుషుల పేర్లు యజమానులుగా ఉండేవి ఈసారి మాత్రం స్త్రీలను యజమానులుగా చూపిస్తూ కార్డులు తీసుకొస్తున్నారు. కొత్తగా మంజూరు చేసిన రేషన్ కార్డులతో మొత్తం కార్డుల సంఖ్య 94.72 లక్షలకు చేరరుకోనుంది. మొత్తం 3.14 కోట్ల మంది ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది. ఇప్పటి వరకు ఇచ్చే సంప్రదాయ కార్డులకు బదులు ఈసారి నుంచి కొత్తగా స్మార్ట్ కార్డులు ఇవ్వబోతున్నారు. ఇందులో ఆధునిక ఫీచర్లు ఉన్నాయి. వీటిపై క్యూఆర్ కోడ్ ఉంటుంది. దాన్ని స్కాన్ చేస్తే ఆ కార్డులో ఉన్న కుటుంబ సభ్యుల పేర్లు, రేషన్ డీలర్ వివరాలు అన్నీ చూపిస్తాయి. ఇప్పుడు వచ్చే కార్డు ఎటిఎం కార్డు పరిమాణంలో ఉంటుంది.

### ఆరు గ్యారంటీల్లో ఇదీ ఒకటి

రేషన్ కార్డుల పంపిణీపై రాష్ట్ర ఆహారం, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ "రేషన్ కార్డుల పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఒకటి. పేదలకు ఆహార భద్రత కల్పించే దిశగా ఒక సంచలనాత్మక నిర్ణయం. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందేలా చూస్తున్నాం. పూర్తి పారదర్శకతతో అవినీతిరహిత విధానాన్ని అనుసరించి కార్డులు అందజేస్తున్నాం." అని పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం చాలా కాలంగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. మీసేవా కేంద్రాలు, ప్రజాపాలన కార్యక్రమం, గ్రామసభలు, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. వాటిని జిల్లా స్థాయిలో సమీక్షించి, అర్హులైన లబ్ధిదారుల జాబితా సిద్ధం చేసింది. అనంతరం గ్రామసభల ద్వారా అర్హుల గురించి తెలియజేసింది. తర్వాత కూడా అభ్యంతరాలు స్వీకరించి తర్వాత ఫైనల్ జాబితా కన్ఫామ్ చేసింది.

# 15, 16వ తేదీల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీ టూర్

నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు జరుపనున్నారు. 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు.

సాయంత్రం 4.30 గంటలకు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రసంగించనున్నారు.16వ తేదీన కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్ లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్సుకు ముఖ్యమంత్రి హాజరవుతారు. 17వ తేదీ ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతి బయలుదేరుతారు. ఈ మధ్యలో ప్రధానమంత్రి మోదీతో అపాయింట్ మెంట్ ఖరారు అయితే సమయం చూసుకుని ఆయనతో సమావేశం అయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పటి వరకూ మోదీ అపాయింట్ మెంట్ ఖరారు కాలేదు.

## రాష్ట్రంలో చంద్రబాబు
# నిరంకుశ పాలన సాగుతోంది

వస్తోందని జగన్ మండిపడ్డారు. "గుంటూరు మిర్చియార్డులో రైతుల పరామర్శకు వెళ్లినప్పుడు ఒక కేసు పెట్టారు. రామగిరిలో లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లినప్పుడు తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిపై కేసు పెట్టారు. పొదిలిలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళితే మూడు కేసులు పెట్టి 15 మందిని అరెస్ట్ చేశారు. పల్నాడులో పోలీసు వేధింపులకు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళితే ఐదు కేసులు నమోదు చేశారు. 131 మందికి నోటీసులు జారీ చేశారు.

సినిమా పోస్టర్ ప్రదర్శించిన యువకుడిని జైల్లో పెట్టారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బంగారుపాళ్యంలో మామిడి రైతులను పరామర్శించడానికి వెళితే ఐదు కేసులు పెట్టి 20 మందిని కస్టడీలోకి తీసుకున్నారని జగన్ మండిపడ్డారు. వారిని అరెస్ట్ చేసినట్టు చూపించలేదని, కోర్టులో హాజరుపరచలేదని అన్నారు. తన ప్రతి పర్యటనలో అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్ పోస్టులు ఏర్పాటు చేసి రైతులను రానీయకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ఇందుకోసం పోలీసు వ్యవస్థను వాడుకోవడం సరికాదని అన్నారు.

# అప్పుడే పైలట్లపై విమర్శలొద్దు

వెల్లడించారు. దేశంలోని పైలట్లు, సిబ్బంది చేస్తున్న అన్ని ప్రయత్నాలను తాను అభినందించాలన్నారు. వారు పౌర విమానయానానికి వెన్నెముక అన్నారు. వారు పౌర విమానయానానికి ప్రాథమిక వనరులని తెలిపారు. పైలట్ల సంక్షేమం, శ్రేయస్సుపైనా తాము శ్రద్ధ వహిస్తామన్నారు. కాబట్టి ఈ దశలో మనం ఎటువంటి నిర్ధారణలకు రాకుండా తుది నివేదిక కోసం వేచి చూద్దామని సూచించారు.దర్యాప్తు నివేదికలో సాంకేతిక అంశాలు ఉన్నాయని, కాబట్టి ఈ నివేదికపై వ్యాఖ్యానించడం అసందర్భమవుతుందన్నారు. ప్రాథమిక నివేదిక వచ్చింది కానీ కచ్చితంగా ఏదైనా తేలే వరకూ వేచి ఉండాలని రామ్మోహన్ నాయుడు సూచించారు. లండన్‌కు వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం 171 రెండు ఇంజిన్లకు ఇంధనాన్ని సరఫరా చేసే రెండు స్విచ్‌లు ఆపేసి ఉన్నాయని, ఆ తర్వాత పైలట్ గందరగోళానికి గురయ్యారని, జూన్ 12న విమానం టేకాఫ్ అయిన కొన్ని సెకన్ల తర్వాత కూలిపోయిందని శనివారం వెలువడిన నివేదిక తెలిపింది. ఒక పైలట్ ఇంధనాన్ని ఎందుకు ఆపివేసారని అడిగితే, మరొకరు తాను అలా చేయలేదని సమాధానం ఇచ్చారని పేర్కొంది. దీంతో పైలట్లపై విమర్శలు వస్తున్నాయి.

### ఏఏఐబీ నివేదికలో ఏమన్నారు?

భారతీయ విమాన ప్రమాద పరిశోధన బ్యూరో (ఏఏఐబీ) ప్రాథమిక వేదిక ప్రకారం, ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన 30 సెకన్లు మాత్రమే ఆకాశంలో ఉంది. రెండు ఇంజిన్‌ల ఇంధన కట్‌ఆఫ్ స్విచ్‌లు 'రన్' నుండి 'కట్‌ఆఫ్'కి మారాయి. అంటే ఇంజిన్‌కు ఇంధనం అందడం ఆగిపోయింది. ఇంజిన్‌కు ఇంధనం అందకపోవడంతో అది శక్తిని కోల్పోయింది. విమానం కూలిపోయింది.

### తక్కువ ఎత్తు కారణంగా రాట్ పని చేయలేదు

విమానం టేకాఫ్ అయిన కొద్ది సెకన్లలోనే రెండు ఇంజిన్‌లు ఆగిపోయాయి, దీనివల్ల అది అవసరమైన శక్తిని పొందలేకపోయింది. దీని తరువాత, రామ్ ఎయిర్ టర్బైన్ (రాట్), ఇది విమానానికి అత్యవసర శక్తి అవసరమని హెచ్చరిస్తుంది. కానీ తక్కువ ఎత్తులోనే ఇంధనం ఆగిపోవడంతో ఇది పని చేయలేదు. అయితే, దీని తరువాత, పైలట్ ఇంజిన్‌ను ప్రారంభించడానికి ప్రయత్నించాడు, కాని అప్పటికే చాలా ఆలస్యమైంది. విమానం కూలిపోయింది. ఏఏఐబీ ప్రాథమిక నివేదికపై వ్యాఖ్యానించడానికి విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా నిరాకరించింది. ఇదే విషయాన్ని ఎక్స్ పెట్టిన పోస్టులో వెల్లడించింది. "దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది. అందుకే ప్రస్తుత వెలుగులోకి వచ్చిన విషయాలపై మేము వ్యాఖ్యానించలేం. దర్యాప్తునకు కావాల్సిన సమాచారాన్ని మేము ఏఏఐబీకి పంపుతున్నాము." అని తెలిపింది.

# అమరావతిలో ఏం జరుగుతోంది.?

వ్యయం 8,800 కోట్ల రూపాయలుగా అంచ నా వేస్తున్నారు. నీరుకొండలో ఎన్టీఆర్ విగ్రహానికి 500 కోట్ల రూపాయల వ్యయ అంచనాగా చెబుతున్నారు. వీటికి నిధుల సమీకరణ పైన ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. మరో 20 కీలక పనుల కు పాలనా పరమైన అనుమతులు ఇవ్వాల్సి ఉంది. ఈ సమయంలో చంద్రబాబు ఈ నెల 14న ఢిల్లీ వెళ్తున్నారు. కేంద్రంతో అమరావతికి నిధుల అంశం పైన చర్చించనున్నట్లు తెలుస్తోంది.

### నిధుల సమీకరణ

ఇప్పటికే కేంద్రం చొరవతో మంజూరు అయిన ప్రపంచ బ్యాంకు - ఏడీబీ రుణాన్ని కేంద్ర గ్రాంటు గా మార్చాలని ఏపీ ప్రభుత్వం కోరుతోంది. దీని పైన ఇప్పటికే మంతనాలు ప్రారంభమయ్యాయి. ఇక 31 మార్చి 2028 నాటికి అమరావతిలో ప్రభుత్వ-సంబంధిత అభివృద్ధి పనులన్నీ పూర్త య్యేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా 31 మార్చి 2027 నాటికి, తొలి రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ హ్యాపీ నెస్ట్ పూర్తి చేయాలని ప్రణాళికలు సిద్ధమయ్యాయి. మార్చి 2028 నాటికి లెజిస్లేచర్ భవనం, ప్రభుత్వ కార్యాలయాల టవర్లు పూర్తి చేయాలని టార్గెట్ గా నిర్ణయించారు. ఆ తరువాత ఇంటీరియర్ పనులు పూర్తి చేయనున్నారు. హైకోర్ట్ భవనం మొత్తం మార్చి 2028 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు.

### తాజా నిర్ణయంతో

ఐకానిక్ భవనాలకు నిధుల అంశం పైన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఇక అమరావతి తొలి గృహ ప్రవేశాల ముహూర్తం ఖరారు అయింది. 2026 సంక్రాంతి రోజున శుభముహూర్తం గా ప్రభు భావిస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్ర మంత్రులు, హైకోర్ట్ జడ్జిలు, శాసన మండలి, శాసనసభ సభ్యులు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శుల బంగళాలు, అఖిల భారత సర్వీసుల అధికారుల నివాస సముదాయం 2026 జనవరి 15 నాటికి సిద్ధం చేయాలని నిర్ణయించారు. దీంతో, ఇప్పుడు ఆర్థిక సమస్యలు రాకుండా కేంద్రం మద్దతు అవసరమని భావిస్తున్న ప్రభుత్వం ఈ దిశగా చేస్తున్న ప్రయత్నాలకు ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గౌరవించుకున్నపుడే అభివృది

రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం ముందుకు వెళుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలపై దృష్టి సారించినట్లు ముఖ్యమంత్రి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. అనుసంధానంగా రేడియల్ రోడ్లను కూడా నిర్మిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. అధిక వడ్డీల కారణంగా రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతోందని, తిరిగి చెల్లించడం కష్టంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డీలు చెల్లించడానికే అధిక ఆదాయం ఖర్చు చేయవలసి వస్తోందని అన్నారు. అధిక వడ్డీ రేట్లకు తీసుకున్న రుణాలపై వడ్డీ తగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు.

# మొన్న రాజాసింగ్.. నేడు లక్ష్మణ్

చరిత్రను గుర్తు చేస్తూ, ఈ హామీని పునరుద్ఘాటించారు. అదే సమయంలో, ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా, దానిని జాతీయ నాయకత్వం ఆమోదించడం కూడా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

### బీసీ ముఖ్యమంత్రి హామీ..

బీజేపీ తెలంగాణలో బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిగా నియమిస్తామని 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రకటించింది. ఈ హామీని పునరుద్ఘాటిస్తూ, బీజేపీ నేత కె.లక్ష్మణ్, ఇతర రాష్ట్రాల్లో బీసీ నేతలను ముఖ్యమంత్రులుగా చేసిన చరిత్రను ఉదాహరణగా చూపారు. ఈ ప్రకటన తెలంగాణలో బీసీ ఓటర్లను ఆకర్షించే లక్ష్యంతో చేసిన రాజకీయ వ్యూహంగా కనిపిస్తుంది, ఎందుకంటే రాష్ట్రంలో బీసీలు జనాభాలో సగానికి పైగా ఉన్నారు. బీసీ ఓటర్లు రాజకీయంగా నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారు. బీజేపీ ఈ హామీ ద్వారా బీసీ సమాజాన్ని ఏకతాటిపైకి తెచ్చి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలతో పోటీ పడేందుకు ప్రయత్నిస్తోంది. అయితే, ఈ హామీ నిజమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుందా లేక ఎన్నికల వ్యూహంగా మాత్రమే పరిమితమవుతుందా అనేది చర్చనీయాంశం.

### రాజాసింగ్ రాజీనామా ప్రభావం..

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను రాష్ట్ర బీజేపీ జాతీయ నాయకత్వానికి పంపింది, దానిని జాతీయ నాయకత్వం ఆమోదించింది. ఈ రాజీనామా బీజేపీలో అంతర్గత ఇబ్బందులను సూచిస్తుంది. రాజాసింగ్ రాజీనామా వెనుక బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించే ఉద్దేశం ఉందా లేక ఇతర రాజకీయ కారణాలు ఉన్నాయా అనేది స్పష్టంగా తెలియలేదు. ఈ రాజీనామా బీసీ సీఎం హామీతో నేరుగా సంబంధం కలిగి ఉందా అనేది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

### బీజేపీ బీసీ నాయకత్వ చరిత్ర..

కె.లక్ష్మణ్, బీజేపీ ఇతర రాష్ట్రాల్లో బీసీలను ముఖ్యమంత్రులుగా నియమించిన చరిత్రను ఉదహరించారు. ఉదాహరణకు, ఉత్తరప్రదేశ్‌లో కల్యాణ్ సింగ్, బిహార్‌లో నితీష్ కుమార్ (సంబంధిత సమయంలో బీజేపీ మిత్రపక్షం) వంటి బీసీ నేతలు ముఖ్యమంత్రులుగా పనిచేశారు. తెలంగాణలో కూడా బీజేపీ గతంలో బీసీ నేతలైన చలపతిరావు, బండారు దత్తాత్రేయ, బండి సంజయ్‌లను రాష్ట్ర అధ్యక్షులుగా నియమించింది. అయితే బీఆర్ఎస్, కాంగ్రెస్ మాత్రం తాజాగా బీసీకి అధ్యక్ష పగ్గాలు అప్పగించకపోవడాన్ని తప్పు పడుతున్నాయి రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీజేపీ బీసీలపై "మొసలి కన్నీరు" కారుస్తోందని, రాష్ట్ర అధ్యక్ష పదవిని బీసీలకు ఇవ్వలేదని ప్రశ్నించారు.

### బీసీ సామాజిక వర్గంపై ప్రభావం..

ఇదిలా ఉంటే బీజేపీ అధ్యక్ష పగ్గాలు ఆ పార్టీలో అంతర్గత ఒత్తిడికి దారితీసినట్లు తెలుస్తోంది.గతంలో బీసీ నేతలైన ఈటల రాజేందర్, డీకే.అరుణ, ధర్మపురి అర్వింద్ వంటి వారిని ప్రముఖ పదవులకు పరిగణించినప్పటికీ, రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం బీసీ నేతను ఎంపిక చేయకపోవడం విమర్శలకు దారితీసింది. ఈ క్రమంలో బీసీ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా, తాజాగా ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ బీసీ ముఖ్యమంత్రి అంటూ చేసిన వ్యాఖ్యలు అసలు బీజేపీలో ఏం జరుగుతోంది అన్న చర్చకు దారితీశాయి.

# హామీలు గాలికొదిలారా.?

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. షాద్ నగర్ నుంచే పోస్టు కార్డుల ఉద్యమం చేపట్టారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామన్న హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కవిత డిమాండ్ చేశారు. వృద్ధులు, వికలాంగులు, మహిళలు సహా ఇతర పింఛన్లు పెంచేలా సోనియా గాంధీ తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్సీ కవిత తన పోస్టు కార్డుల ద్వారా కోరారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సార్లు రైతు బంధు డబ్బులను ఎగవేసిందని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తున్నామని పేరు చెప్పి బస్సుల సంఖ్య తగ్గించారని ఆరోపించారు. ఇచ్చిన హామీ ప్రకారం ఉచిత బస్సు అమలుచేస్తూనే.. బస్సు ల సంఖ్య పెంచాలని కవిత డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క కాకునూరు గ్రామానికి చెందిన మహిళలకే ఈ 18 నెలల్లో 5 కోట్ల రూపాయలు బాకీ పడ్డారని, ఆడబిడ్డలకు స్కూటీలు ఇప్పించేందుకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ కింద రూ.1 లక్షతో పాటు తులం బంగారం సైతం ఇస్తామన్న ఎన్నికల హామీ ఏమైందని కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. సీఎం రేవంత్ కేసీఆర్ జపం చేసుడు తప్ప ఇంకెం చేస్తున్నారని కవిత ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలోనే పాలమూరు %-% రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 90 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆమె ఆరోపించారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టులో ఒక్క తట్ట మట్టి తియ్యకుండానే కాంట్రాక్టర్లకు వందల కోట్ల రూపాయలు అడ్వాన్స్ రూపంలో ఇచ్చారని ఆరోపించారు. అప్పు చేసిన రూ.2 లక్షల కోట్లను సీఎం రేవంత్ రెడ్డి ఏం చేశారని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి కొత్తగా ఏం పథకాలు ప్రవేశపెట్టకున్నాపర్వాలేదు, కానీ తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ పెట్టిన పథకాలను కొనసాగించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. గురుకులాల్లో పిల్లలు చనిపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

## మీరు ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీసీ రిజర్వేషన్ల పెంపు ప్రక్రియను తాము చేపట్టిన సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జైలులో ఉన్నారని, ఆమె ఎప్పుడు పోరాటం చేశారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల పెంపు క్రెడిట్‌ను కవిత తీసుకోవడంపై టీపీసీసీ చీఫ్ స్పందించారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ బీసీలకు రిజర్వేషన్ల పెంపు అంశంపై ఎప్పుడూ దృష్టి పెట్టలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన రిజర్వేషన్ల పెంపును కవిత తన విజయంగా చెప్పుకోవడం హాస్యాస్పదమని అన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై ఆమె చెబుతున్న మాటలు విని తెలంగాణ సమాజం నవ్వుకుంటోందని ఎద్దేవా చేశారు. తీహార్ జైల్లో ఉన్న కవిత బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఎప్పుడు పోరాటం చేశారని నిలదీశారు. అసలు కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని ప్రశ్నించారు. కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలని అన్నారు. ఇలాంటి నిర్ణయాలని అభినందించేందుకు కూడా కేసీఆర్‌కు మనసు రావడం లేదని విమర్శించారు. గతంలో ఎన్నో బిల్లుల విషయంలో బీఆర్ఎస్ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి మద్దతు పలికిందని తెలిపారు. కానీ బీసీలకు మేలు జరిగే ఈ నిర్ణయంపై మాత్రం నోరు మెదపడం లేదని విమర్శించారు. కడుపునిండా విషం పెట్టుకొని కౌగిలించుకొన్నట్లుగా విపక్షాల ధోరణి ఉందని అన్నారు.

## పశ్చిమ నియోజకవర్గంలో సుపరిపాలన తొలి అడుగు
## కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి డా.స్వామి

**విశాఖపట్నం** విశాఖ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి శనివారం నాడు విశాఖా పశ్చిమ నియోజకవర్గంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే గణబాబుతో కలసి ఇంటింటికి వెళ్లి ఏడాది కూటమి పాలన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. ఏ ఎన్నిక జరిగినా విశాఖ నగర ప్రజలెప్పుడు టీడీపీ వైపే వుంటారు. గత 5 ఏళ్లలో జరగని అభివృద్ధి, సంక్షేమం ఏడాదిలోనే చేశాం. పించన్లు పెంచాం, ఇంట్లో ఎంత మంది ఉన్నా తల్లికి వందనం ఇచ్చాం. త్వరలో ఉచిత బస్సు,అన్నదాత సుఖీభవ, నిరుద్యోగ భృతి ఇచ్చాం. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.

## అమలాపురం గ్రామంలో
## హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటన
### ఘనంగా స్వాగతం పలికిన అమలాపురం గ్రామస్తులు

**అనకాపల్లి** హోం మంత్రి వంగలపూడి అనిత శనివారం నాడు నక్కపల్లి మండలం అమలాపురం గ్రామంలో? పర్యటించారు. మంత్రికి మహిళలు అడుగడుగున హారతులతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో కనకమహాలక్ష్మి అమ్మవారిని మంత్రి దర్శించుకున్నారు. అమలాపురంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇంటింటికి వెళ్ళి ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు.ఆర్ అండ్ బి (10 లక్షల నిధులతో) కల్వర్టుకు శంకుస్థాపన చేసారు. గ్రామస్తులతో ముఖా-ముఖీలో పాల్గొన్నారు. ప్రజల యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారు. నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు. గత ప్రభుత్వంలో ఫించను 1000 రూపాయలు పెంచడానికి ఐదు సంవత్సరాలు సమయం పెట్టింది. ఇప్పుడు ఎన్డియే ప్రభుత్వంలో ఒకసారే 1000 రూపాయలు పెంచాము ఎంతమంది పిల్లలు ఉన్నా,తల్లికి వందనం ఇచ్చాం. ఇప్పటికే రెండు గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. అమలాపురం గ్రామంలో రోడ్లు,డ్రైనేజీలు మేము వేసినవేనని అన్నారు.(గ్రామం పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోండి. ఇల్లు లేని వారికి 3 సెంట్లు స్థలం ఇచ్చి,ఇల్లు కట్టిస్తాం. రైతులు అందరికి న్యాయం చేస్తాం. ఎలాంటి అపోలు వద్దు. అమలాపురం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు.

# సింహగిరిలో
# నేత్రపర్వంగా సహస్రనామార్చన

**సింహాచలం** వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి సహస్రనామార్చన నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపం లో అధిష్టింపజేశారు. సహస్రనామార్చనలో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. తదుపరి స్వామివారి అంతరాలయ దర్శనమునకు అనుమతించారు.

## తుంగతుర్తిలో అడుగుపెట్టే
# అర్హత రేవంత్ రెడ్డికి లేదు
### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్

**సూర్యాపేట** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల 14న తిరుమలగిరిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఉండటంతో ఆయనపై ఘాటు విమర్శలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖబర్దార్.... రేవంత్ రెడ్డి ముందు గోదావరి కాళేశ్వరం జలాలు ఇచ్చి తుంగతుర్తిలో అడుగు పెట్టు, ఏ ముఖం పెట్టుకొని వస్తున్నావని ప్రశ్నించారు. నీళ్లు లేక తుంగతుర్తి రైతులు విలపిస్తున్నారు

రైతుల గోడు కనబడటం లేదా! తుంగతుర్తి చైతన్యవంతమైన గడ్డ నీకు గుణపాఠం చెప్తారు అసలు తుంగతుర్తిలో అడుగుపెట్టే అర్హత రేవంత్ రెడ్డికి లేదు ఎన్నికల ప్రచారంలో తుంగతుర్తి కి వచ్చి ఫేక్ బాండ్లు ఇచ్చి హామీలు ఇచ్చి అందర్నీ పచ్చి మోసం చేశాడు. ముందు వాటికి సమాధానం చెప్పు ఇక్కడ స్థానిక ఎమ్మెల్యేకు సోయలేదు. తుంగతుర్తి లో అడుగడుగున అవినీతి రౌడీ రాజ్యం నడుస్తుంది. నియోజకవర్గం 1200 కోట్లతో అభివృద్ధి చేసిన అని గప్పాలు కొడుతుండు దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయి.. మిస్టర్ సామెల్!
తుంగతుర్తిలో నేను తెచ్చిన నిధులకు పనులకు కొబ్బరికాయలు కొడుతూ, పబ్బం గడుపుతున్నాడు. ఈ అసమర్థ నాయకులతో తెలంగాణ ఆగం అయిందని ఆయన ఘాటు విమర్శలు చేశారు.

# వైభవంగా నాదనలోగ భరతనాట్య నృత్య ప్రదర్శన

**- కళలు కాపాడటం మన కర్తవ్యం: మామిడి హరికృష్ణ**

**సిరి నిహిత, గురు లక్ష్మీప్రియలకు ప్రశంసలు**

**నాదనలోగా డాన్స్ స్కూల్ ఆధ్వర్యంలో భవ్యంగా... సిరి నిహిత అరంగేట్రం**





దమ్మాయిగూడ (ప్రశ్న న్యూస్) "భారతీయ సాంప్రదాయ కళలు మన మూలాలను తెలియజేసే అద్దం. ఇవి రాబోయే తరాలకూ అందాలంటే మనం కళను ప్రేమించాలి, కాపాడాలి" అని భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ పేర్కొన్నారు. దమ్మాయిగూడ కేంద్రంగా నాట్య విద్యను అందిస్తున్న నాదనలోగా భరతనాట్యం డాన్స్ స్కూల్ ఆధ్వర్యంలో నాగారంలో శుక్రవారం రోజు నిర్వహించిన సిరి నిహిత అరంగేట్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దమ్మాయిగూడకు చెందిన యువ నర్తకి సిరి నిహిత, గురువు లక్ష్మీప్రియ శిక్షణలో భరతనాట్యంలో నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రశంసలు అందుకుంది. ఐదు వందల మందికిపైగా కళాభిమానులు ఈ నాట్య ప్రదర్శనను తిలకించి హర్షాతిరేకం వ్యక్తం చేశారు.

**నాట్యమే కాదు - నిష్ఠతో నిండి ఉన్న ప్రదర్శన..**

ఈ సందర్భంగా, హరికృష్ణ మాట్లాడుతూ "ఇలాంటి అరంగేట్రాలు కళను పరిరక్షించే గొప్ప అవకాశాలు. ఇవి ఒక కుటుంబం, గురువు, విద్యార్థి మధ్య ఉన్న నిబద్ధతను, భావోద్వేగాన్ని అందరికి తెలియజేస్తాయి. సిరి నిహిత నాట్యాన్ని చూసిన ప్రతి ఒక్కరూ ఆమెలో ఉన్న నిశ్చల శ్రద్ధను గుర్తించారు" అని అన్నారు.

**ప్రముఖులు సందడి - అభినందనల వెల్లువ..**

ఈ కార్యక్రమానికి భారతీయ టెలివిజన్ వ్యాఖ్యాత సినీ దర్శకుడు ఓంకార్, సాయి సారస్ నాట్యాలయ డైరెక్టర్ రమ్య ప్రదీప్, ఆహా ఓటీటీ వాణిజ్య విభాగం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈసందర్భంగా, ఓంకార్ మాట్లాడుతూ

"ఒక గురువు శ్రద్ధతో, విద్యార్థి శ్రమతో కలిసినప్పుడు కళ అందమైన రూపాన్ని దాల్చుతుంది. లక్ష్మీప్రియ శిక్షణలో సిరి నిహిత ఆత్మవిశ్వాసంతో వేదికను ఆక్రమించిన తీరు ఆదర్శప్రాయం" అన్నారు.

**లైవ్ సంగీతం - నాట్యానికి ప్రాణం..**

ప్రదర్శన సమయంలో వేదికపై ప్రత్యక్షంగా వాయిద్యకారుల సమన్వయం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. వాయలిన్, మృదంగం, నాట్య సంగీతం నాట్య శైలికి కొత్త ఊపునిచ్చింది. ప్రతి కూర్పు ముగిసే సరికి హాల్ అంతా కరతాళధ్వనులతో మార్మోగింది. అంతిమంగా, నిర్వహణ బృందం, వాలంటీర్లు, సాంకేతిక సిబ్బంది సహకారంతో పాటు తల్లిదండ్రులు రామకుమార్, పుష్ప ప్రతీమకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

**నాదనలోగా - నాట్యకళకు ఆధునిక పునాది..**

దమ్మాయిగూడలోని నాదనలోగా డాన్స్ స్కూల్ భారతీయ నాట్యకళను నూతన తరం ముందుకు తీసుకెళ్లే దిశగా ముందడుగు వేస్తోంది. లక్ష్మీప్రియ శిక్షణలో తయారవుతున్న ప్రతిభావంతుల ప్రదర్శనలు క్లాసికల్ డాన్స్ పట్ల యువతలో ఆసక్తిని పెంచుతున్నాయి.

# లష్కర్లో బోనాలు,మార్కెట్లో భయభ్రాంతులు

**- బోయిన్ పల్లి మార్కెట్లో శాంతి భద్రతలకు ధోకా లేదా.? - గతం లాగా ఈసారి "మారణాయుధాలతో నృత్యాలు చేస్తారా.?**

**- "మార్కెట్లో "రేణుక ఎల్లమ్మ "తల్లికి ప్రతి ఏటా 250 పై చిలుకు మేకల బలి**

**- బోనాల రోజు హమాలీలు రారాజులు,సెట్లా పైసా కార్మికుల తీన్మార్ ఆట**

**- పండుగ రోజు మార్కెట్లో సుమారు మూడు నుంచి 5 వేల మంది భక్తులు తరలివస్తారు**

**- ఉత్తర మండలం పోలీసులు "లష్కర్లో బిజీ"బోయిన్ పల్లి మార్కెట్లో "గంజాయి, తాగుబోతుల బ్యాచ్ వీరంగం**

**- గత సంవత్సరం ఫలహారపు బండి ఊరేగింపులో "మారణాయుధాలతో నృత్యాలు,అడ్డుకుంటే అంతే సంగతులు.?**

**- బోనాల ఉత్సవాల్లో"తిరుమల గిరి పోలీసులు లష్కర్లో విధులు.మార్కట్లో(పెట్రోలింగ్ వాహనం)2 లేదా నల్గురితో గస్తీ.?**



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)ఈ నెల 13 వ తేదీన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్లో జరిగే బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని మార్కెట్ వర్గాలు ఆలోచనలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.అసలు బోయిన్ పల్లి మార్కెట్ మోండా నుంచి విడిపోయిన తర్వాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ గా గుర్తింపు పొందిన విషయం విదితమే!కానీ గత ఇరవై మూడుసంవత్సరాలుగా బోయిన్ పల్లి మార్కెట్లో కార్మిక సంఘాలు, కమీషన్ ఏజెంట్లు విడివిడిగా మార్కెట్లో ఉన్న "రేణుక ఎల్లమ్మ తల్లి"ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు.ఇలాఆనవాయితీగా వస్తున్న ఈ సాంప్రదాయాన్ని క్రమం తప్పకుండా అందరు కలిసి బోనాల పండుగను జరుపుకుంటారు.

**అసలు ట్విస్ట్ ఏమిటి:**

ఆదివారం బోయిన్ పల్లి మార్కెట్లో ఉన్న రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద పెద్ద ఎత్తున బోనాలు నిర్వహించాలని మార్కెట్లో "174"దుకాణాల్లో విధులు నిర్వహిస్తున్న "హమాలీలు"ప్రతి షాపు యజమాని నుంచి పండుగ సందర్భంగా ఐదు నుంచి ఆరు వేలు సొంత ఖర్చుల కోసం అడగడం.(చంద వసూళ్లు చేసి అమ్మవారి సమక్షంలో ఆనంద కేళిలో ఊగిపోతారు)(మరో విషయం ఏమిటంటే షాపు యజమాని అందరు బాగుండాలని మేకల బలి కోసం ఖర్చు ఎంతైనా వాళ్లే ఇస్తారు.) 12 వ తేదీన శనివారం సాయంత్రం ఆరు గంటల నుంచి హమాలీలు "మేకలను" బలి కార్యక్రమం మొదలు పెడుతారు,అది అర్ధరాత్రి పన్నెండు గంటల వరకు కొనసాగుతుంది.ఆ రోజు సుమారు"250"మేకలు రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం ముఖద్వారం వద్ద బలి ఇస్తూ "అమ్మవారిని కొరికలు కొరుక్కుంటారు.అమ్మలని కన్న అమ్మ "ఆ తల్లి రేణుక ఎల్లమ్మ తల్లి"బోయిన్ పల్లి మార్కెట్ నుంచి గత్తర పోవాలని,రైతులు,కమీషన్ ఏజెంట్లు,ఖరీదు దారులు, అధికారులు అందరూ ఆనందంతో పాటు అష్టైశ్వర్యాలను పొందాలని అమ్మవారిని కొరుకుంటారు.ఈపండుగ వాతావరణంలో హమాలీల కుటుంబ సభ్యులు కూడా మార్కెట్లో ఉన్న మహిమ గల "రేణుక ఎల్లమ్మ తల్లి"ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.సంవత్సరంలో ఒక్కసారి సందర్శించే అద్భుతమైన వేదికగా మారనున్న బోయిన్ పల్లి మార్కెట్.గ్రామంలోసుమారు రెండు,మూడు మండలాల్లో ఉండే జనం ఎంతైతే ఉంటారో,అంతటి జనం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్లో రేపు జరగబోయే బోనాల పండుగ ఉత్సవాల్లో పాల్గొనేందుకు భక్తులు బైలెళ్లుతారు.అసలుగ్రామంలో జరిగే ఏడాదికి ఒకసారి జరిగే జాతర వాతావరణంలో ఆధ్యాత్మిక ఆహ్లాదకరంగా హమాలీలు ఏఎంసీలో పండుగను జరుపుకుంటారు.



**ఫలహారపు బండి ఊరేగింపు:**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో రేపు జరగబోయే బోనాల పండుగ ఉత్సవాల్లో భాగంగా హమాలీలు,దుకాణాల యజమానులు ఫలహారపు బండి ఊరేగింపు శివ శక్తులతో ,కళాకారులతో "ఢిజే సౌండ్ సిస్టం"తో బెదరగ అదరకొడుతూ ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు.కానీ అసలు బోయిన్ పల్లి మార్కెట్ కి సంబంధం లేని వ్యక్తులు (గంజాయి,మందుబాబులు) చూట్టూ పక్కల ప్రజలు తండోపతండాలుగా వస్తారు.బోనాల జాతరలో పాల్గొని పలువురిని పరిషాన్ చేస్తారు.ముఖ్యంగా పొకిరీలు ఎక్కువగా మహిళల పట్ల దురుసుగా వ్యవహరిస్తారు. గత ఏడాది బోనాల జాతరలో ఫలహారపు బండి ఊరేగింపులో "%జ%:10 కి చెందిన యాజమాని బౌన్సర్లతో హంగామా చేయడమే కాకుండా,అదే ఊరేగింపులో "మారణాయుధాలతో నృత్యాలు చేస్తూ మార్కెట్లో పలువురిని భయభ్రాంతులకు గురి చేశారు.అక్కడే విధి నిర్వహణలో ఉన్న తిరుమల గిరి పోలీసులు ఎం జరుగుతుందో తెలుసుకునే లోపు అక్కడ నుంచి అసాంఘిక శక్తులు మాయమైయ్యారు.అదృష్టవశాత్తు ఎలాంటి సంఘటన చోటు చేసుకోకపోవడం గమనార్హం,ఆ పరిస్థితిల్లో మార్కెట్లో వెయ్యిలల్లో ఉన్న జనసంద్రానికి నలుగురు పోలీసులు విధులు నిర్వహించడం ఆశ్చర్యం.గతంలో ఇలాగే "లష్కర్ బోనాలు జాతరలోఉత్తరమండల పోలీసులు విధుల్లో ఉంటే,మారెడ్ పల్లి



జరగబోయే బోనాల జాతరకు ఐదు నుంచి ఎనిమిది వేల మంది ప్రజలు వస్తున్నప్పుడు మార్కెట్ అధికారులు,పోలీస్ ఉన్నతాధికారులకు ముందస్తు నివేదిక ఇవ్వాల్సిన బాధ్యత లేదా ? రేపు జరగరానిది ఏమైనా జరిగితే ఎవరు బాధ్యులు అని ప్రశ్నిస్తున్నారు మార్కెట్ వర్గాలు.ఇప్పటికైనామార్కెట్ అధికారులు,పోలీస్ అధికారులు కలిసి గ్రౌండ్లో జరుగుతున్న బోనాల జాతర పై ఫోకస్ చేస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.అలాగే మార్కెట్ కి సంబంధం లేని వ్యక్తులు, గంజాయి మందుబాబులు కనిపిస్తే అదుపులోకి తీసుకోవడం,ఎవరైనా మారణాయుధాలతో సంచరించిన వారి పట్ల అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు సమాచారం ఇవ్వాలని మార్కెట్ పెద్దలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఠాణాలో ఓ వ్యక్తిని చితకబాదిన విషయమై పోలీస్ స్టేషన్ కేనిప్పు పెట్టిన ఘనులు అక్కడి ప్రజలు.ఇదే తరహాలో ఏమైనా జరగరాని సంఘటనలు చోటు చేసుకుంటే ప్రజలకు ఇబ్బందులు తప్పవు ?ఇప్పటికైనా నార్త్ జోన్ డిసిపీ రష్మీ పెరుమాళ్ బోయిన్ పల్లి మార్కెట్ పై ఫోకస్ చేస్తే బాగుంటుందని అలాగే ఇంత పెద్ద ఎత్తున బోనాల జాతరలో పాల్గొనే ప్రజలు వెయ్యిలల్లో ఉంటున్నారు కాబట్టి,వారికి తగ్గట్టు పోలీస్ యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని మార్కెట్ వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**మార్కెట్ సెక్రటరీ దరఖాస్తు:**

ఇంత పెద్ద మార్కెట్లో జరగబోయే బోనాల పండుగ ఉత్సవాల్లో వెయ్యిలల్లో పాల్గొనే భక్తులు,మార్కెట్ కి చెందిన వ్యక్తులు,సిబ్బంది లెక్కకు మించిన ప్రజలు జాతరకు వస్తుంటే మార్కెట్ అధికారులు మాత్రం చిన్న పత్రం ఇచ్చి చెతులు దులుపుకుంటున్నారు.సుమారు బోయిన్ పల్లి మార్కెట్ లో

## 31 బస్టాప్‌లో ప్రయాణికులను పరుగులు పెట్టించిన ఆర్టీసీ బస్సు



**సికింద్రాబాద్** సికింద్రాబాద్ స్టేషన్ సమీపంలోని 31 బస్ స్టాప్ లో ఆర్టీసీ బస్సు ప్రయాణికులను పరుగులు పెట్టింది. బస్సులో డ్రైవర్ లేకుండా బస్సు వెళ్ళడంతో పాదచారులు,వాహనదారులు అవాక్కైయారు. బస్సు నుంచి దూరంగా వెళ్ళిపోవడానికి పాదచారులు పరుగులు పెట్టారు. రెండు వాహనలు డీ కోట్టి ,షాపు షట్టర్ ను డీకోట్టి బస్సు నిలిచిపోయింది..హ్యాండ్ బ్రెక్ వెయకుండా డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్ స్టాప్ లో వదిలి వెళ్ళడంతో ఘటన జరిగింది. బస్సు డీకోట్టడంతో ఇద్దరికి గాయలు,ఒక వాహనం ధ్వంసం అయ్యాయి. రాత్రి సమయంలో ఘటన జరిగింది.

## వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్న సినీ హీరో సంపూర్ణేష్ బాబు.



**బ్రహ్మంగారిమఠం** భూత భవిష్యత్తు వర్ధమాన కాలజ్ఞానం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని సినిమా హీరో సంపూర్ణేష్ బాబు శనివారం దర్శించుకున్నారు. బ్రహ్మంగారిమఠం వచ్చిన ఆయన స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయానికి రాగా దేవాలయ పిట్ పర్సన్ శంకర్ బాలాజీ ,మేనేజర్ ఈశ్వరయ్య చారి లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శనం చేపించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు బ్రహ్మంగారి పుస్తకాలతో పాటు బ్రహ్మంగారి శేష వస్త్రంతో సత్కరించారు. అనంతరం దివంగత పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వాముల వారి ప్రథమ పుత్రుడు వెంకటాద్రి స్వామిని మఠాధిపతి నివాసంలో కలిశారు .ఈ సందర్భంగా సినిమా హీరో సంపూర్ణేష్ బాబుకు బ్రహ్మంగారి చరిత్ర గూర్చి ఆయన వివరించారు. ఆ తర్వాత దృశ్యాలతో సన్మానించి స్వామి వారి పుస్తకాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బందితోపాటు సినిమా హీరోతోపాటు వచ్చిన సినీ నటులు తదితరులు పాల్గొన్నారు. సంపూర్ణేష్ బాబును చూడటానికి స్థానికంగా ఉన్న ప్రజలు భక్తులు ఎగ బడ్డారు

## కరెంటు ట్రాన్స్ఫార్మర్ లలోని కాపర్ వైర్ దొంగలించిన అంతర్ రాష్ట్ర నేరస్తులు అరెస్టు



**గజ్వేల్** కరెంటు ట్రాన్స్ఫార్మర్ లలోని కాపర్ వైర్ దొంగలించిన అంతర్ రాష్ట్ర నేరస్తులని పోలీసులు అరెస్టు చేసారు.సిద్దిపేట జిల్లా పోలీసు కమిషనర్ డా అనురాధ మాట్లాడుతూ గత మే నెలలో కొండపాక మండల కేంద్రంలో ఉన్న కరెంటు ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైర్ దొంగలించి రైతులను బాగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఏఈ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించామని అన్నారు.సిద్దిపేట జిల్లాలో మరికొన్ని గ్రామాలలో కూడా కరెంటు ట్రాన్స్ఫార్మర్లు పగలగొట్టి కాపర్ వైర్ దొంగలించిన నేరస్తులను పట్టుకోవాలని ఉద్దేశంతో గజ్వేల్ ఎసిపి నరసింహులు ఆధ్వర్యంలో తొగుట సిఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, బేగంపేట ఎస్ఐ మైపాల్ రెడ్డి, సిబ్బంది హెడ్ కానిస్టేబుళ్లు మధుసూదన్ రెడ్డి, రమణ, కానిస్టేబుళ్లు రమేష్, శ్రీకాంత్, భాస్కర్ రెడ్డి, నరేష్, తిరుపతి, సతీష్, మజీద్, రత్నాకర్, చంద్రం, స్వప్న, వనిత, ఐటీ కోర్ సిబ్బంది శ్రీకాంత్, రమేష్ సిబ్బందితో కలిసి స్పెషల్ టీమ్స్ ను ఏర్పాటు చేశామన్నారు. నిందితులు మహమ్మద్ అజారుద్దీన్ రాజస్థాన్ రాష్ట్రానికి చెందినవాడు. నాలుగు సంవత్సరాల క్రితం ట్రాన్స్ఫారం కరెంటు ట్రాన్స్ఫారం పగలగొట్టి కాపర్ వైర్ దొంగదించిన కేసులో శామీర్ పేట పోలీసులు అరెస్టు చేసారు. మహమ్మద్ షాకీర్ లను అరెస్టు చేసి జ్యుడిషియల్ డిమాండ్ కు పంపించడం జరిగింది. తెలీమ్ ఖాన్,సలీమ్ అలియాస్ సోహెల్, అక్రమ్ అను పరారీలో వున్నారని ఆమె వెల్లడించారు.

## వైయస్సార్ సిపీ నేత ఇరగం రెడ్డి రామకృష్ణారెడ్డిని పరామర్శించిన రెడ్యనీ సోదరులు.



**బ్రహ్మంగారిమఠం** దువ్వూరు మండలం, చిన్నశింగన పల్లెగ్రామానికి చెందిన వైయస్సార్ సిపీ దువ్వూరు మండల అధ్యక్షుడు ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి సోదరుడు వైయస్సార్ సిపి నేత ఇరగంరెడ్డి రామకృష్ణారెడ్డి కర్నూలులోని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో బైపాస్ సర్జరీ చేయించుకొని తన స్వగ్రామం ఐన చిన్న శింగనపల్లెలోని వారి స్వగృహానికి రావడం తెలుసుకున్నవైయస్సార్ సిపి నేత, ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యనీ వెంకటసుబ్బారెడ్డి, వైయస్సార్ సిపి నేత,కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యనీ చంద్రశేఖర్ రెడ్డిలు శనివారం ఇరగం రెడ్డి రామకృష్ణారెడ్డిని పరామర్శించి,జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. రామకృష్ణారెడ్డి త్వరిత గతిన కోలుకోవాలని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు రెడ్యనీ సోదరులు తెలిపారు.ద

ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి మండల అధ్యక్షుడు ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి, దువ్వూరు సింగల్ విండో మాజీ అధ్యక్షుడు తుమ్మల మస్తాన్ రెడ్డి,వైసీపీ నేతలు నారుపల్లె సుబ్బారెడ్డి, అమ్మిరెడ్డి నాగేంద్ర కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి బీసీలమంతా రుణపడి ఉంటాం

**- బీసీ ల నడ్డి విరిచిన బీఆర్ఎస్...బీజేపీ పై ఫైర్**

**- యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు : ఏనుగుల ప్రశాంత్ కుమార్**



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బీసీలకు 42 శాతం రాజకీయ,ఉద్యోగ రిజర్వేషన్లు కల్పించినందుకు బీసీలంతా కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉన్నామని యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగుల ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గౌరవ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నాయకత్వంలో ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తుందని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ ఓటర్లు ఐక్యంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఘన విజయానికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు.ఒకప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 32 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 23 శాతానికి తగ్గించి బీసీల నడ్డి విరిచిందని విమర్శించారు. అలాగే బీజేపీ పార్టీ బీసీలను కేవలం ఓటు బ్యాంకులుగా వాడుకుందని, కేంద్రంలో అధికారంలోకి వచ్చాక బీసీలపై కపట ప్రేమ చూపించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే దేశవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లను అమలు చేసి చూపాలని ఏనుగుల ప్రశాంత్ కుమార్ సవాలు విసిరారు.

## బీసీ రిజర్వేషన్లకు ఆమోదం

## - ప్రజా హక్కుల విజయానికి నిదర్శనం

**- బోయినిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్**

**- బోయిని ఎల్లేష్ యాదవ్**



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఆమోదం తెలిపిన తీర్మానాన్ని ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ అభినందించారు. ఈ నిర్ణయం చారిత్రాత్మకమని, బీసీ సమాజానికి న్యాయం జరిగే దిశగా దోహదపడుతుందన్నారు.బోయినిపల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ "ఇది కేవలం రాజకీయ నిర్ణయం కాదు, బీసీల హక్కుల సాధన కోసం సాగిన పోరాటానికి విజయం," అని ఆయన అన్నారు. బీసీల జనాభాను పరిగణలోకి తీసుకొని రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం చూపిన ప్రతిబద్ధతకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.దేశవ్యాప్తంగా అరుదైన విధంగా కుల గణన చేపట్టి విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక న్యాయానికి మార్గదర్శకుడిగా నిలిచారని ఎల్లేష్ పేర్కొన్నారు.చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేసిన కృషిని కూడా ఆయన ప్రశంసించారు. బీసీ సంఘాలు, ప్రజాప్రతినిధులు ఈ నిర్ణయాన్ని స్వాగతించాలని ఎల్లేష్ యాదవ్ పిలుపునిచ్చారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్

## అమలును స్వాగతిస్తున్నాం

**- తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు**

**- బత్తుల మహేందర్ యాదవ్**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) భారత్ జూడో యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ హామీని నెరవేర్చే దిశగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2018 పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఆర్డినెన్స్ జారీ చేయడం హర్షనీయమని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది బీసీ సంఘాల,నాయకుల సమిష్టి విజయంగా ఆయన పేర్కొన్నారు. బీసీ హక్కుల సాధనలో ఈ ఆర్డినెన్స్ ఒక మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయానికి మద్దతుగా,ప్రజా ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## బోయినిపల్లి మండలంలో

## స్వచ్ఛ సర్వేక్షన్ బృందం తనిఖీలు

**- మూడు గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై కేంద్ర బృందం సంతృప్తి**





బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా బోయినిపల్లి మండలాన్ని సందర్శించిన కేంద్ర బృందం సభ్యులు అనూష,శిరీష, ఎస్‌బిఎం జిల్లా కో-ఆర్డినేటర్ సురేష్ లతో కలిసి మండలంలోని 23 గ్రామాల నుండీ కోరెం, రామన్నపేట,స్తంభంపల్లి గ్రామాలను ఎంపికచేసి క్షేత్రస్థాయి పరిశీలనలు చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం,వాడకంపై, అలాగే పాఠశాలలలో ఉన్న కమ్యూనిటీ టాయిలెట్ల నిర్వహణ, ఇంకుడు గుంతల పనితీరు, గ్రే వాటర్ మేనేజ్మెంట్ (కిచెన్ గార్డెన్లు) తదితర అంశాలపై సమీక్ష జరిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలు, డ్రైనేజీ ఎండ్ పాయింట్లు, గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ప్రతిరోజూ చేపడుతున్న చెత్త సేకరణ, తడి%-%పొడి చెత్త వేరు చేయడంపైనా పరిశీలన జరిగింది. అలాగే కంపోస్ట్ షెడ్‌ల నిర్వహణ, గ్రామాల్లోని ఎస్సీ,ఎస్టీ ఇతర రిజర్వుడ్ కుటుంబాల పరిసరాలను కూడా పరిశీలించిన కేంద్ర బృందం అధికారులు, స్థానిక పారిశుధ్య పరిస్థితులపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బోయినిపల్లి ఎంపీడీఓ బీమ జయశీల, మండల పంచాయతీ అధికారి శ్రీధర్,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఇచ్చినా

# హామీలన్నీ నెరవేరుస్తాం

**- రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

**- కులగణన చేస్తే బీసీలలో ముదిరాజుల జనాభా ఎక్కువగా ఉంది**

**- నిరుపేదలైనటువంటి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తాం**

**- ముదిరాజులంతా ఏకమైతే రాజ్యాధికారం వారిదేనన్న ఎమ్మెల్యే భూపతి రెడ్డి**





ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో పలు అభివృద్ధి ప్రారంభోత్సవాలు కార్యక్రమంలో పాల్గొన్నారు.నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి ధర్పల్లి లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఎలా కొనసాగుతుందని లబ్ధిదారులతో మాట్లాడి తెలుసుకున్నారు. దమ్మన్నపేట్ లో పెద్దమ్మ ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. గౌడ సంఘంలో పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు పలు కులా సభ్యులు కాంగ్రెస్లో భారీ చేరికలు జరిగాయి.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ సనాతన ధర్మం అంటూ ఒక్కరిది అన్నట్టుగా ప్రవర్తిస్తున్న కొందరు సనాతన ధర్మం అంటే ప్రతి ప్రాణి ప్రతి జీవిలో ఒక నాగుపాములో నాగదేవతను చూసుకొని కొలుస్తాం అలాగే ప్రతి వస్తువు భూమి ఆకాశం అన్ని దేవుళ్ళతో సమానం అని మనం కొలుస్తాం అలాంటిది ఏ ఒక్కరి సొత్తు కాదు సనాతన ధర్మం మన అందరిది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగన చేసి ఎవరెవరికి ఎంత అభివృద్ధి పనులు చేయాలని నిర్ణయించుకోవడం జరిగింది. అందులో కులగణలో ముదిరాజ్ బీసీలలో ముదిరాజులే ఎక్కువగా ఉన్నారు. వారందరి సహకారం ఉంటే అధికారం ఎటు పోదని ముదిరాజులు ఏకమైతే రాజ్యం మీదే అవుతుంది. అంత జనాభా ఉండి ఒక ఎమ్మెల్యే గెలిచారని ఆయన అన్నారు. దమ్మన్నపేట లో నిరుపేదలైనటువంటి అర్హులైన ప్రతి ఒక్కరికి కట్టిస్తాం అని ఏ ఒక్కరూ కూడా ఇల్లు లేదని నిరాశ పడకుండాదు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్పల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలరాజ్, మనోహర్ రెడ్డి, అరికెల నర్సారెడ్డి, జెసిబి శ్రీనివాస్, చెలిమెల నరసయ్య, పుప్పాల సుభాష్, అబ్దుల్ హమీద్, సొసైటీ చైర్మన్లు చిన్నారెడ్డి, జనార్దన్ రెడ్డి, జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంతనాయక్, లింబ గౌడ్, మాజీ సర్పంచ్ భగవాన్ రెడ్డి, ధర్పల్లి ఎమ్మార్వో శాంత, ఇన్చార్జ్ ఎంపీడీవో

## సీజనల్ వ్యాధుల ముప్పు మధ్య గ్రామాల ప్రజలు

**- నిధుల కొరతతో చేతులెత్తేసిన గ్రామ పంచాయతీలు**

**- పల్లెలో పారిశుధ్యం చితికిపోయింది**

**- చెత్త సేకరణ కుప్పకూలింది - ట్రాక్టర్ల నిర్వహణ భారంగా మారింది**

**- కాంగ్రెస్ పాలనలో పల్లె ప్రగతి కుదేలవుతోంది**

**- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే: సుంకె రవిశంకర్**







గంగాధర్,(ప్రశ్న న్యూస్) గంగాధర మండలంలోని ముప్పిడి నర్సయ్య గ్రామంలో శ్రమదానంలో పాల్గొన్న చొప్పదండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, అనంతరం బూరుగుపల్లి క్యాంప్ ఆఫీస్‌లో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయింది. ఇంటింటి చెత్త సేకరణ నిలిచిపోయింది. ట్రాక్టర్లు మూలనపడ్డాయి. గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితి దారుణంగా ఉంది," అని రవిశంకర్ అన్నారు. బీఆర్ఎస్ హయాంలో గ్రామాల్లో శుభ్రత కోసం ట్రాక్టర్లు, ట్రక్కులు, వాటర్ ట్యాంకర్లు అందించామని, వాటి నిర్వహణకు నిధుల కొరత వల్ల ఇప్పుడవి పనిచేయలేని స్థితిలో ఉన్నాయని అన్నారు. పంచాయతీల్లో నెలకు రూ.6-12 వేల వరకూ కిస్తీలు చెల్లించాల్సిన అవసరం ఉందని, మరమ్మతులకు మరో రూ.20-30 వేలు ఖర్చవుతోందని వివరించారు.

**డీజిల్ లేక, నిధుల్లేక - వారం, పది రోజులకు ఒక్కసారే చెత్త సేకరణ**

కొన్ని పంచాయతీల్లో వారానికి ఒకసారి మాత్రమే చెత్త సేకరణ జరుగుతుండగా, మరికొన్నింటిలో ట్రాక్టర్లు పూర్తిగా నిలిపివేసినట్లు చెప్పారు. డ్రైనేజీలు క్లీన్ చేయకపోవడం, మురుగునీరు వీధుల్లో పారడం, చెత్త వేళ్లాడిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

**"కనీసం బిల్లులు కూడా విడుదల చేయడంలేదు"**

సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత బిల్లుల కోసం కార్యదర్శులు ఏడాదిగా ఎదురు చూస్తున్నారని, ఎఫ్‌డీఎఫ్ నిధులు వస్తాయని చెప్పి పనులు చేయించి ప్రభుత్వం చేతులు దులిపిందని మండిపడ్డారు.

**"మొద్దు నిద్ర మానండి - గ్రామాలపై కన్నెత్తండి"**

ప్రభుత్వం ఇప్పటికైనా గ్రామాల వైపు దృష్టి పెట్టి, పల్లె ప్రగతికి పురోగతి అందించాలని రవిశంకర్ డిమాండ్ చేశారు. పల్లెల్లో వర్షాకాలం నేపథ్యంలో వ్యాధుల ముప్పు పెరుగుతుందని హెచ్చరించారు. పల్లె ప్రజలకు నిత్యవసర వసరులు, మౌలిక

### ధర్పల్లి ఎస్ ఐ కళ్యాణిని, పిఎస్ సిబ్బందిని

## అభినందించిన ధర్పల్లి సిఐ



ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో హొన్నాజిపేట్ గ్రామానికి చెందిన ఫిర్యాదుదారుడు లక్ష్మీ నర్సాగౌడ్ పి ఎస్ కు వచ్చి హొన్నజీపేటలోని వీర హనుమాన్ టెంపుల్ యొక్క తాళం పగలగొట్టి ఎవరో గుర్తు తెలియని దొంగలు హుండీ పగులగొట్టి అందులో ఉన్న నగదును ఎత్తుకెళ్లారని ఫిర్యాదు చేయగా ఎస్సై కేసు నమోదు చేసినారు. హొన్నాజీపేట గ్రామానికి చెందిన ఫిర్యాదుదారుడు వసీం తన షాప్ తాళం ఎవరు గుర్తు తెలియని దొంగలు పగలగొట్టి దొంగతనానికి ప్రయత్నించారని ఫిర్యాదు ఇవ్వగా ఎస్ఐ కేసు నమోదు చేసి ,ఈ రెండు కేసుల దర్యాప్తులో భాగంగా ఎస్సై స్పెషల్ టీం ను ఫామ్ చేసి గాలింపు చర్యలు చేపట్టగా నిందితుడిని ధర్పల్లి బస్టాండ్ వద్ద పట్టుకొని పంచనామ నిర్వహించి అతని పేరు గోత్రాల నాగరాజు (ఆర్ ఒ) మంచిప్ప గ్రామం అతని పైసలు స్టేషన్లలో కేసులు ఉన్నాయి అతని వద్ద నుండి 2106 /-రూపాయలను సీజ్ చేసి రిమాండ్ కు పంపనైనది. ఈ రెండు కేసులను 24 గంటల్లో చేదించినందుకు ధర్పల్లి సిఐ ధర్పల్లి ఎస్సై ని ,పి ఎస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

## లష్కర్ బోనాల సంబరాలు




సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ లోని రాణిగంజ్ డిజిటల్ రీ రోడ్డు లో శ్రీ రేణుక ఎల్లమ్మ టెంపుల్ లో బోనాల సందర్భంగా అమ్మవారికి ఘనంగా పూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు సుమారు 2000 మంది దాకా ఈ అన్నదాన కార్యక్రమానికి విచ్చేశారు (టెంపుల్ ప్రెసిడెంట్) జి. బాల నరసింహ, డి. భగత్ సింగ్ (వైస్ ప్రెసిడెంట్), అర్జున్ శీను (జనరల్ సెక్రెటరీ),సాయికుమార్ (ఎగ్జిక్యూటివ్ నెంబర్),బిక్షపతి (కార్యదర్శి), రమేష్ (ఎగ్జిక్యూటివ్ నెంబర్), నరసింహ, రామ్ యాదవ్, మరికొందరు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

### ఉత్సాహంగా సాగిన ఫ్రెండ్లీ పోలీస్,

## ప్రెస్ క్రికెట్ మ్యాచ్ లు

**క్రికెట్ మ్యాచ్ లను ప్రారంభించి క్రికెట్ ఆడిన జిల్లా ఎస్పీ**



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెండ్లి క్రికెట్ మ్యాచ్ లలో పోలీస్ ఏ టీమ్, సిరిసిల్ల ప్రెస్ టీమ్, పోలీస్ బి టీమ్, వేములవాడ ప్రెస్ టీమ్ ల మధ్య ఉత్సాహంగా కొనసాగిన క్రికెట్ పోటీలు. శనివారం రోజున జిల్లాలోని స్థానిక కళాశాల మైదానంలో పోలీస్, ప్రెస్ మధ్య జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. మొదటగా పోలీస్ ఎ టీమ్, సిరిసిల్ల ప్రెస్ మధ్య జరిగిన మ్యాచ్ లో పోలీస్ ఎ టీమ్ గెలుపొందగా ,రెండవ మ్యాచ్ లో పోలీస్ బి టీమ్, వేములవాడ ప్రెస్ మధ్య జరుగగా వేములవాడ ప్రెస్ టీమ్ గెలుపొందగా ఫైనల్ మ్యాచ్ పోలీస్ టీమ్, వేములవాడ ప్రెస్ టీమ్ అడగా మొదట బ్యాటింగ్ చేసిన పోలీస్ ఎ టీమ్ నిర్ణిత 10 ఓవర్లలో 77 పరుగులు చేయగా వేములవాడ ప్రెస్ జట్టు నిర్ణిత 10.ఓవర్లలో 73 పరుగులు చేయగా పోలీస్ ఎ టీమ్ 4 పరుగుల తేడాతో గెలుపొందడం జరిగింది. మొదటి ప్లేస్ పోలీస్ ఎ టీమ్. రెండవ ప్లేస్ వేములవాడ ప్రెస్ టీమ్. మూడవ ప్లేస్ సిరిసిల్ల ప్రెస్ టీమ్. అనంతరం జట్ల సభ్యులకు జిల్లా ఎస్పీ బహుమతులు అందించారు. ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నిత్యం బిజీగా ఉండే పోలీసులు, జర్నలిస్టులు కొంత సేపు ఆహ్లాదకరంగా గడిపారు అని అన్నారు. ప్రెస్, పోలీసుల మధ్య మంచి సత్సంబంధాలు ఉండడానికి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందని. ప్రతి సంవత్సరం ఒక సారి ఈ విధంగా క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆటవిడుపుతో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు. క్రికెట్ మ్యాచ్ ప్రారంభించే ముందు సిరిసిల్ల టీవీ 9 రిపోర్టర్ ప్రసాద్ ఇటీవల గుండెపోటుతో మరణించగా 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక**



వాజేడు(ప్రశ్న న్యూస్) ములుగు జిల్లా వాజేడు మండలంలో యూత్ కాంగ్రెస్ గ్రామ పంచాయతీల కమిటీల ఎన్నికల్లో భాగంగా శుక్రవారం వాజేడు మండల పరిధిలోని ఏడుజర్లపల్లి పంచాయతీ లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గౌరారపు సర్వేశ్వరరావు అధ్యక్షతన పార్టీ జెండా ఆవిష్కరించి గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ బాబు గ్రామ కమిటీ సమావేశంలో మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయాల్లోకి యువతను తీసుకువచ్చి పార్టీని మరింతగా బలపరిచి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ముగించే విధంగా అందరూ కష్టపడాలని ఆయన అన్నారు ఏడుజర్లపల్లి గ్రామపంచాయతీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ ఏడుజర్లపల్లి మాజీ ఉప సర్పంచ్ అంకెనబోయిన నరసింహారావు సోషల్ మీడియా నాయకులు చెన్నంసరబాబు చెన్నం మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు ఏడుజర్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు బట్ట శ్రీకాంత్ ఉపాధ్యక్షులు కొండ గొర్ల వెంకటేష్ కార్యదర్శి చెన్నం నవీన్ కోశాధికారి వాసం ఆదినారాయణ వీరితోపాటు కార్యవర్గ సభ్యులు 8 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేదు

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జిల్లెల్లలో 26 ఇందిరమ్మ ఇండ్ల పత్రల పంపిణీ**



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన 26 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ మంజూరు పత్రాలు ఎంపీడీఓ కార్యాలయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. లబ్ధిదారులు వారికి కేటాయించిన ఇండ్లలోకి వెంటనే వెళ్ళాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగిందని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా రాళ్లపేట గ్రామంలో నిర్మిస్తున్న ఇండ్లు తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై పీడీ హౌసింగ్, ఎంపీడీఓను అభినందించారు.

### మట్టి కోసం ఆందోళన చెందవద్దు

మట్టి కోసం లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని తమ దృష్టికి వచ్చిందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తమ గ్రామంలోని చెరువు, తమకు సంబంధించిన పొలంలో ఉన్న మట్టిని వినియోగించుకునేందుకు గ్రామ పంచాయితీ కార్యదర్శి ద్వారా తహశీల్దార్ కు తెలిపితే ఆయన అనుమతి తీసుకున్న తర్వాత ఆ మట్టిని గృహ నిర్మాణ అవసరాలకు వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కెకె.మహేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప, వైస్ చైర్మెన్ నర్సింగం, పీడీ హౌసింగ్ శంకర్, డీపీఓ షర్ఫుద్దీన్, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో హైకోర్టు లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ




వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వరం దేవస్థానాన్ని హైకోర్టు,తెలంగాణ లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ పంచాక్షరి తన కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు.ఆలయ సాంప్రదాయం ప్రకారం అర్చకులు స్వస్తి వచనాలతో ఆహ్వానించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రాజన్నకు కోడె ముక్కులు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో వేద పండితులు వారి కుటుంబానికి ఆశీర్వచనాలు అందించి స్వామివారి శేష వస్త్రం, ప్రసాదం అందజేశారు.వారి వెంట వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్,వేములవాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అర్ర ప్రవీణ్ కుమార్, ఆలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## విక్కుర్తి రాజేశం భౌతిక కాయానికి మనోహర్ రెడ్డి నివాళులు



వేములవాడ,(ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లె గ్రామానికి చెందిన విక్కుర్తి రాజేశం అనారోగ్యంతో మృతి చెందారు. మృతదేహాన్ని సందర్శించి, ఘనంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడిసె సదానందం, ఏనుగు తిరుపతి రెడ్డి, నల్ల సతీష్ రెడ్డి, విక్కుర్తి సాయి గౌడ్, మిట్టపల్లి అనిల్, నల్ల రవి, అయిత వెంకటేశం తదితరులు కూడా హాజరై కుటుంబాన్ని పరామర్శించారు.

# స్థల సేకరణ చేస్తే నిర్మాణానికి సహకరిస్తాం

**- మంత్రి పొన్నం ప్రభాకర్**






నల్గొండ (ప్రశ్న న్యూస్) అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న బీసీ సంక్షేమ వసతిగృహాలు, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలకు స్థల సేకరణ చేస్తే భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పోన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ హాస్టల్ల భవనాల నిర్మాణానికి జిల్లాల వారీగా సల సేకరణ చేసి ప్రతిపాదనలు పంపించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నల్గొండ జిల్లాలో 32 బి సి సంక్షేమ పాఠశాలలు,కళాశాలలు, సంక్షేమ వసతి గృహాలు ఉండగా సుమారు 30 అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయని, వీటన్నిటికి పక్కా భవనాలు నిర్మించేందుకు వెంటనే స్థలాలు చూసి ప్రతిపాదనలు పంపించాలన్నారు. కులవృత్తులను కాపాడటంలో భాగంగా ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల ఈత చెట్లు, 5 లక్షల తాటి చెట్లను నాటడం లక్ష్యంగా పెట్టుకున్నామని, అలాగే కాటమయ్య రక్షణ కిట్లను ఉమ్మడి నల్గొండ జిల్లాలో వీలైనంత ఎక్కువ మందికి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని , ఉమ్మడి నల్గొండ జిల్లాకు మరో 10 వేల రక్షణ కిట్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రహదారి భద్రతలో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇదివరకే నల్గొండ దృష్టి పేరుపై మంచి కార్యక్రమాలు నిర్వహించారని, వీటిని వీటిని కొనసాగిస్తూ, అన్ని పాఠశాలలు ,కళాశాలల్లో రోడ్డు భద్రత క్లబ్బులను ఏర్పాటు చేయాలని, జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి విద్యార్థుల్లో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కింద 195 కోట్ల మంది మహిళలు 6500 కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణం చేశారని తెలిపారు.ఆర్టీసీలో 3035 కొత్త ఉద్యోగాలు ఇచ్చామని, హైదరాబాదులో కాలుష్యం తగ్గించేందుకుగాను ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతున్నామని, త్వరలోనే 2,800 బస్సులు హైదరాబాద్లో తిరిగే ఏర్పాటు చేస్తున్నామని, నల్గొండ జిల్లాకు 77 ఈవి బస్సులను మంజూరు చేయగా, శనివారం సుమారు 40 బస్సులను ప్రారంభించడం జరిగిందని, మంత్రి వెల్లడించారు. నిజాం కాలం నాటి నార్కెట్పల్లి బస్ డిపోను దత్తత తీసుకొని డిపోకు పూర్వ వైభవం తీసుకొస్తామని, వారం, పది రోజుల్లో రూటింగ్ ను సెట్ చేస్తామని, నార్కెట్పల్లి డిపోలో బస్సులను మూడింతలు పెంచి వారసత్వ సంపాదన కాపాడుతామని హామీ ఇచ్చారు. రానున్న కాలంలో పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ లో ఎలక్ట్రిక్ వాహనాల పద్ధతిని అమలు చేయనున్నమని, అలాగే ఎలక్ట్రిక్ వాహనాలు కొన్నవారికి ఎలాంటి రిజిస్ట్రేషన్ లేదని చెప్పారు. రోడ్డు భద్రతలో భాగంగా ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే శాశ్వతంగా డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే నిర్ణయం తీసుకొనున్నామని, ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ లు చేయనున్నామని చెప్పారు. జిల్లా అటవీశాఖ, డిఆర్డిఓ, బీసీ సంక్షేమ శాఖలు సంయుక్తంగా ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఈత, తాటివనాలను పెంచాలని తెలిపారు.రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నల్గొండ ,మిర్యాలగూడ, నార్కెట్పల్లి బస్సులను పెంచాలని, బీసీ సంక్షేమ హాస్టల్లు, భవనాల నిర్మాణం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ,నకిరేకల్ బస్ డిపోను పట్టిష్టం చేయాలని కోరారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా అమలు చేసేలా చూడాలని, ముఖ్యంగా ప్రజలలో అవగాహన కల్పించేందుకు వేగం కన్నా ప్రాణముఖ్యం అనే నినాదాలను ప్రతి వాహనం వెనుక తప్పనిసరిగా రాయించాలని ,డ్రైవింగ్ లైసెన్సులను ఇచ్చే సమయంలో కఠినంగా ఉండాలని ,తప్పనిసరిగా వ్యక్తులు లేకుండా లైసెన్స్ ఇవ్వవద్దని, దండు మల్కాపూర్ లోని ఫిట్నెస్ సెంటర్ ను ఉపయోగంలోకి తీసుకురావాలని, మన ఊరు-మనబడి కింద చేపట్టిన పాఠశాల ,సంక్షేమ వసతి గృహాలను పూర్తిచేసి వినియోగం లోకి తేవాలని, అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల పనులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ బీసీ సంక్షేమ హాస్టల్ భవనాలు, ప్రభుత్వ భవనాలను ఇవ్వాలని, దీనివలన అద్దె బాధ తప్పుతుందని అన్నారు.నాగార్జునసాగర్ శాసనసభ్యులు కొండూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ డిగ్రీ కళాశాల భవనంమార్చాలని, బీసీ సంక్షేమ హాస్టల్ కు మరమ్మతులు చేయించాలని, తన నియోజకవర్గం లోని కొన్ని రూట్ లకు కొత్త బస్సులను మంజూరు చేయాలని కోరారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో పాత రోడ్లలోని పలు బస్సులను రద్దు చేయడం జరిగిందని ,వాటన్నిటిని పునరుద్ధరించాలని, మిర్యాలగూడలోని బీసీ సంక్షేమ హాస్టల్ ను మార్చాలని కోరారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ నకిర్ కల్ నియోజకవర్గం బస్సులుపెంచాలని, ముంబై బస్సును పునరుద్ధరించాలని, అలాగే చిట్యాల బస్సు పునరుద్ధరించాలని, కేతేపల్లి మండలం మూసి గురుకుల పాఠశాల భవన నిర్మాణాన్ని పూర్తిచేయాలని కోరారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ రవాణా, బీసీ సంక్షేమ వసతి గృహాల విషయంలో జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ జిల్లాలో ఆరు రాష్ట్ర రహదారులు, ఒక జాతీయ రహదారి ఉందని, రహదారి భద్రతలో భాగంగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించామని, మారముల ప్రాంతాలకు ప్రత్యేక రూట్లను ఏర్పాటు చేయనున్నామని, ఈ సంవత్సరం ఈత ప్లాంటేషన్ పై ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తున్నామని, కొన్ని హాస్టళ్లు 80% పూర్తయ్యాయని, నిధులు లేమీవల్ల ఆగిపోయాయని, వాటికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ బస్సుల నిర్వహణ ,కాటమయ్య రక్షణ కిట్లు ,బీసీ సంక్షేమ వసతి గృహాలు, మహాత్మ జ్యోతిబా పాఠశాలల పై వివరించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ రహదారి భద్రతపై తెలియజేయగా, జిల్లా ట్రాన్స్పోర్ట్ ఉప కమిషనర్ వాణి తమ శాఖ ద్వారా చేపట్టే కార్యక్రమాలను తెలియజేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రవాణా శాఖ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్, జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రులు గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కీట్లను పంపిణీ చేశారు. అంతకుముందు మంత్రులు, శాసనమండలి చైర్మన్, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ కార్యాలయావరణంలో వనమహోత్సవం కింద మొక్కలను నాటారు.

## ఆధునిక మౌలిక సదుపాయాలతో

# పోలీస్ శాఖ మరింత పటిష్టం

సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణను మరింత బలోపేతం చేయడానికి నూతనంగా ఏర్పాటు చేసిన వీర్నపల్లి పోలీస్ స్టేషన్ భవన కోసం రెవెన్యూశాఖ నుండి పోలీస్ శాఖకు స్థలం కేటాయించగా అట్టి స్థలంలో భూమి పూజ కార్యకమనికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గీతే.

ఈసందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ వీర్నపల్లి లో రెండు ఎకరాలలో నూతన పోలీస్ స్టేషన్ భవనం కోసం రెవెన్యూశాఖ నుండి పోలీస్ శాఖకు కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్న ప్రాంతం వీర్నపల్లి అని, ఈప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం యంత్రాంగం భాధ్యత అని అన్నారు. పేద ప్రజలకు న్యాయం చేకూర్చేలా పోలీసులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కోరారు. ఎస్పీ మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను వినియోగించుకోని ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పోలీసు శాఖ ముందంజలో ఉందన్నారు. పోలీసు వ్యవస్థలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ మెరుగైన భద్రత వ్యవస్థను నెలకొల్పడం జరుగుతుందని, శాంతి భద్రతల ఎక్కడ అదుపులో ఉంటాయో అక్కడ అభివృద్ధి సాధ్యమని జిల్లా ఎస్పీ గారు అన్నారు. శాంతిభద్రతలను పర్యవేక్షించడంలో భాగస్వామ్యమై ప్రజలకు మరింత రక్షణగా ఉంటూ వీర్నపల్లి మండల ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో మండల కేంద్రంలో నూతన హంగులతో పోలీస్ స్టేషన్ భవనం కోసం రెవెన్యూశాఖ నుండి పోలీస్ శాఖకు కేటాయించిన స్థలంలో భూమి పూజ చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కె. కె మహేందర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు లక్ష్మణ్,రమాకాంత్, ఎల్లగౌడ్, రాహుల్ రెడ్డి,ఏఎంసీ చైర్మెన్ రాములు నాయక్, సెస్ డైరెక్టర్ మల్లేశం,ప్రజాప్రతినిధులు,



పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజానేతకు శుభాకాంక్షలు



భద్రాచలం(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్గా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు ఏఐసీసీ సభ్యులు పొదెం వీరయ్య పదవి బాధ్యతలు చేపట్టి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు, భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ ఒక్క సంవత్సర కాలంలో అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని, కార్పొరేషన్ ను అభివృద్ధి పథంలో నడిపించారు ముఖ్యంగా కార్పొరేషన్ విశ్రాంతి ఉద్యోగులకు పెన్షన్రీ బెనిఫిట్లు కల్పించే నిర్ణయం తీసుకొని అందరి మనసులు గెలుచుకున్నారు రాష్ట్రంలోని అటవీ అభివృద్ధి కోసం వన మహోత్సవాలు ప్రత్యేక హరితపథకాలు సబ్ పల్లెలకు మొక్కలు పంపిణీ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు మొదలైనవి చేపట్టి కార్పొరేషన్ ప్రతిష్టను మరింత పెంచారు ఈ సందర్భంగా భద్రాచలంలోని వారి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘన సన్మానం నిర్వహించారు చైర్మన్ అందరితో సద్భావన సమావేశం నిర్వహించి ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు చైర్మన్ పొదెం వీరయ్య చిరకాలం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని నాయకులు కార్యకర్తలు ఆకాంక్షించారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు హర్షణీయం

**- కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం**

**- యూత్ కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గం అధ్యక్షులు : న్యాత నవీన్**

**- న్యాత నవీన్ నేతృత్వంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలతో పొగడ్తల వర్షం కురుస్తోంది. వేములవాడలో ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ అర్బన్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నంది కమాన్ వద్ద ఘనంగా పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడంతోపాటు, ప్రజల్లో ఈ నిర్ణయంపై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని నాయకులు తెలియజేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్ మాట్లాడుతూ"బీసీల సాధికారతకు దారితీసే ఈ నిర్ణయం



చరిత్రలో నిలిచిపోతుంది. రిజర్వేషన్ల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ వదిలిపెట్టని పోరాటం ఇవాళ ఫలించిందన్న భావన బీసీ ప్రజల్లో నెలకొంది. గ్రామస్థాయిలో ప్రజలకు ఈ విషయాన్ని తెలియజేసేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడతాం," అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బొమ్మ తిరుపతి,మాజీ సర్పంచ్ పండుగ ప్రదీప్,నాయకులు స్వామి,ఇర్ఫాన్,సునీల్, కాసార్ల అరుణ్ కుమార్, గాలిపెల్లి బాబు,శ్యామల రమేష్, బాణాల రాజు, భారత్, అభిలాష్, అరుణ్, మద్దెల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అసాధ్యుడివయ్యా



కూలీ నుంచి ఇంకో లిరికల్ వీడియో వచ్చేసింది. పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ ని లాంచ్ చేశారు. విచిత్రంగా ఇందులో రజనీకాంత్, నాగార్జున కనిపించలేదు. మలయాళ క్యారెక్టర్ ఆర్టిస్ట్ సౌభిన్ షాహిర్ తెగ హుషారుగా డాన్సు చేయడం ఫ్యాన్స్ ని షాక్ కి గురి చేసింది. షిప్ యార్డ్ లో మౌనికా అంటూ సాగే ఈ పాటకు అనిరుద్ రవిచందర్ ఎప్పటిలాగే క్రేజీ ట్యూన్ కంపోజ్ చేశాడు. వినగానే అర్థం కాకపోయినా మెల్లగా వినేకొద్దీ స్లో పాయిజన్ లా ఆకట్టుకుంటోంది. మెయిన్ క్యాస్టింగ్ లేకుండా పూజా హెగ్డే లాంటి టాప్ హీరోయిన్ ని పెట్టుకుని ఇలా చిత్రీకరించడం ఒక్క లోకేష్ కనగరాజ్ వల్లే సాధ్యమవుతుందేమో. మౌనికా సాంగ్ ఛార్ట్ బస్టర్ కావడం ఖాయం. అసలైన వీడియో కంటెంట్ దాచుకుని ఇలా పాటలతో హైప్ ఎక్కించడంలో లోకేష్, అనిరుద్ లు వంద శాతం మార్కులు కొట్టేస్తున్నారు. ఒకపక్క వార్ 2 నుంచి ఒక్క సాంగ్ బయటికి రాలేదు. టీజర్ తప్ప ఇప్పటిదాకా ఎలాంటి పబ్లిసిటీ చేయలేదు. కానీ పోటీలో ఉన్న కూలి మాత్రం ఇలా బజ్ విషయంలో దూసుకుపోవడం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. హార్బర్ కూలిగా రజినీకాంత్ నటిస్తున్న ఈ గ్యాంగ్ స్టర్ డ్రామాలో నాగార్జున విలన్ గా నటిస్తుండగా ఉపేంద్ర, అమీర్ ఖాన్ ప్రత్యేక పాత్రలు పోషిస్తున్నారు. చెన్నై మీడియాలో ప్రచారం జరుగుతున్నట్టు కూలి ట్రైలర్ లేకుండానే డైరెక్ట్ గా థియేటర్ రిలీజ్ జరిగినా ఆశ్చర్యపోనక్కర్లేదు. దానికి సరిపడా బజ్ క్రమంగా ఏర్పడుతోంది. పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశ పనుల్లో ఉన్న కూలి జూలై నెలాఖరుకి బీజీఎమ్ తో సహా ఫస్ట్ కాపీ సిద్ధం చేసుకోబోతోంది. క్వాలిటీ విషయంలో రాజీ పడని లోకేష్ కనగరాజ్ ఈ ప్రాజెక్టు మీద రెండేళ్లుగా వర్క్ చేస్తున్నాడు. రజినీకాంత్ తక్కువ డేట్లతో వేగంగా పూర్తి చేసినప్పటికీ నిర్మాణాంతర కార్యక్రమాలకు ఎక్కువ సమయం తీసుకుంటున్నాడు. తమిళనాడు నుంచి మొదటి వెయ్యి కోట్ల గ్రాసర్ అవుతుందని కోలీవుడ్ ఫ్యాన్స్ గంపెడంత ఆశలతో ఎదురు కూస్తున్నారు.

# 'పాలిటిక్స్ చాలా కాస్ట్లీ'..

## ఓ ఇంటర్వ్యూలో నటి కంగనా రనౌత్



ప్రజాప్రతినిధులు, పీఏలతో తమ నియోజకవర్గాలకు వాహనాల్లో వెళ్లేందుకు రూ.లక్షల్లో ఖర్చవుతున్నదని కంగనా రనౌత్ తెలిపారు. నియోజకవర్గంలోని ఒక్కో ప్రదేశం 300-400 కిలోమీటర్ల దూరంలో ఉండటమే అందుకు కారణమన్నారు. అందుకే రాజకీయాలు ఖర్చుతో కూడుకున్నవని ఆమె అభిప్రాయపడ్డారు. ఎంపీలకు వచ్చే జీతం సరిపోవట్లేదని, అందుకే మరో ఉద్యోగం చేసుకోవాల్సి వస్తోందని చెప్పారు. ఇప్పటికే చాలామంది ఎంపీలకు వ్యాపారాలు ఉన్నాయని, మరికొందరు న్యాయవాదులుగా ఉన్నారని ఆమె తెలిపారు.ఎంపీగా ఉంటే మరో ఉద్యోగం అవసరం కాబట్టి ఆ పదవిని వృత్తిగా తీసుకోలేమని కంగన అన్నారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురించి కూడా ఆమె మాట్లాడారు. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలను తానే తగ్గించానని ట్రంప్ చెప్పుకుంటున్నారని, గతంలో ట్రంప్‌కు తాను మద్దతుదారునని, కానీ ఇప్పుడు ఆయన తీరు తనకు నచ్చడం లేదని చెప్పారు. అమెరికా విషయంలో కూడా ఆయన తప్పులు చేస్తున్నారని తనకు అనిపిస్తోందన్నారు.ఇదిలావుంటే తాను రాజకీయ జీవితాన్ని పూర్తిగా ఆస్వాదించలేకపోతున్నానని ఇటీవల కంగనా చెప్పారు. ప్రజలు తన వద్దకు పంచాయతీ స్థాయి సమస్యలను కూడా తీసుకొస్తున్నారని, 'మీ సొంత డబ్బును ఉపయోగించి సమస్యను పరిష్కరించండి' అని అంటున్నారని ఆమె అసహనం వ్యక్తంచేశారు. ప్రధాని కావాలన్న లక్ష్యం ఉందా అని మీడియా ప్రశ్నించగా.. అందుకు తాను సమర్థురాలిని కాదన్నారు. ఆ కోరిక తనకు లేదని, దేవుడు తనను ప్రధానిని చేయడని వ్యాఖ్యానించారు.



# అనుష్క అభిమానులకు నిరాశ

అన్నీ అనుకున్న ప్రకారం జరిగి ఉంటే ఇవాళ అనుష్క ఘాటీ థియేటర్లలో విడుదలయ్యేది. ఇది వస్తుందనే నమ్మకంతో జూన్ నెలాఖరు దాకా బయ్యర్లు బోలెడు ఆశలు పెట్టుకున్నారు. తీరా చూస్తే మళ్ళీ వాయిదా పడింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు, వీఎఫ్ఎక్స్ అంటూ యువి సంస్థ కారణాలు చెబుతోంది కానీ మళ్ళీ ఎప్పుడు రిలీజనేది మాత్రం చెప్పడం లేదు. నిన్న జరిగిన బాహుబలి 10 ఇయర్స్ రీ యునియన్ వేడుకైనా వచ్చి ఉంటే బాగుండేది కానీ స్వీటీ దర్శనం జరగలేదు. ప్రభాస్, రాజమౌళి పర్సనల్ గా రిక్వెస్ట్ చేసినా వ్యక్తిగత కారణాల వల్ల అందుబాటులో లేనని బదులు చెప్పడంతో తను లేకుండానే సెలెబ్రేషన్స్ చేసుకున్నారు. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి టైం నుంచే అనుష్క బయటికి రావడమనేది పెద్ద టాస్క్ అయిపోయింది. ఆ సినిమా ప్రమోషన్లలో కూడా అనుష్క నేరుగా కనిపించలేదు. ఏదో ఇంటర్వ్యూ చేసినా దాని వీడియో వదల్లేదు. సినిమా హిట్టయిపోయింది కాబట్టి సరిపోయింది కానీ లేదంటే సోషల్ మీడియాలో లేనిపోని డిస్కషన్ జరిగేది. ఇప్పుడు ఘాటీ వచ్చే టైం అయ్యింది. కెరీర్ లో మొదటిసారి లేడీ గ్యాంగ్ స్టర్ పాత్ర పోషించడం ఫ్యాన్స్ ఓ రేంజ్ లో అంచనాలు పెట్టుకున్నారు. ఇప్పటిదాకా చిన్న టీజర్, లిరికల్ సాంగ్ తప్ప ఎలాంటి ప్రమోషనల్ కంటెంట్ బయటికి రాలేదు. అవి కూడా పెద్దగా బజ్ పెంచలేకపోయాయి. అసలు అనుష్క బయటికి రాకపోవడం గురించి రకరకాల కథనాలు వస్తున్నా వాటికి క్లారిటీ రావాలంటే తను కనీసం ఒక్కసారైనా ప్రెస్ మీట్స్ లాంటి వాటిలో పాల్గొనాలి. ఘాటీ టైటిల్ రోల్ తనదే కాబట్టి ఈసారి తప్పుకునే ఛాన్స్ ఉండకపోవచ్చు. ఏదో ఒక ఈవెంట్ కైనా రావాల్సి ఉంటుంది.

# తండ్రి బాటలోనే నాగ చైతన్యా..?



ఫ్లాపుల పరంపరకు తెరదించుతూ 'తండేల్' మూవీతో ఉపశమనాన్ని అందుకున్నాడు అక్కినేని నాగచైతన్య. ఈ సినిమా గురించి రిలీజ్ ముంగిట టీం చెప్పిన స్థాయిలో అద్భుతాలు జరిగిపోకున్నా.. ఉన్నంతలో మంచి ఫలితాన్నే అందుకుంది. దీంతో హమ్మయ్య అనుకున్న చైతూ.. తన తర్వాతి చిత్రానికి ఉత్సాహంగా సిద్ధమయ్యాడు. 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో చైతూ.. ఒక భారీ మిస్టిక్ థ్రిల్లర్లో నటిస్తున్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్లో బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ మధ్యలో ఉంది. దీని తర్వాత చైతూ నటించే సినిమా గురించి ఇప్పుడు ఆసక్తికర ప్రచారం జరుగుతోంది. అతను ఓ తమిళ దర్శకుడితో జట్టు కట్టబోతున్నట్లు సమాచారం. అతనే.. పి.ఎస్.మిత్రన్. తమిళంలో థ్రిల్లర్ చిత్రాలకు పేరుపడ్డాడు మిత్రన్. ఇప్పటిదాకా అతను తీసినవన్నీ థ్రిల్లర్ సినిమాలే. విశాల్ హీరోగా తెరకెక్కిన బ్లాక్ బస్టర్ మూవీ 'ఇరింబు తిరై' (తెలుగులో అభిమన్యుడు) చిత్రంతో దర్శకుడిగా పరిచయం అయ్యాడు మిత్రన్. ఆ తర్వాత శివ కార్తికేయన్‌తో తీసిన 'శక్తి' సినిమా కూడా హిట్ అయింది. ఆపై కార్తితో అతను చేసిన 'సర్దార్' ఇంకా పెద్ద హిట్ అయింది. ప్రస్తుతం మిత్రన్.. కార్తితోనే 'సర్దార్-2' చేస్తున్నాడు. దీపావళికి ఆ సినిమా రిలీజ్ కాబోతోంది. మిత్రన్ తెలుగులో సినిమా చేస్తాడని ఇంతకుముందే వార్తలు వచ్చాయి. ఇప్పుడు చైతూతో అతను సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. తన శైలికి తగ్గట్లే థ్రిల్లర్ కథను చేయాలని అనుకుంటున్నాడట. అది పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కే అవకాశాలున్నాయి. ప్రస్తుతం చైతూ తండ్రి నాగార్జున సైతం రా.కార్తీక్ అనే తమిళ దర్శకుడితో సినిమాకు సన్నాహాలు చేసుకుంటున్నాడు. త్వరలోనే ఆ సినిమా మొదలు కాబోతోంది.

# నాగార్జునకు ఈ రీమేక్.. కరెక్టేనా?



ఏడాదిన్నర కిందట సంక్రాంతికి 'నా సామి రంగ'తో ప్రేక్షకులను పలకరించాడు అక్కినేని నాగార్జున. సోలో హీరోగా ఆయనకు అదే చివరి చిత్రం. ఇప్పటిదాకా కొత్త సినిమా ఏదీ మొదలుపెట్టలేదు. ఇటీవలే ఆయన కీలక పాత్ర పోషించిన 'కుబేర' రిలీజైంది. ఆ సినిమా మంచి ఫలితాన్నందుకుంది. అందులో నాగ్ నటనకు ప్రశంసలు దక్కాయి. ఆయన త్వరలోనే 'కూలీ' మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఐతే నాగ్ సోలో హీరోగా చేసే సినిమా కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. దాని గురించి రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి కానీ.. ఎంతకీ ఆ సినిమా మొదలైతే కావడం లేదు. తమిళ దర్శకుడు రా.కార్తీక్ ఈ చిత్రాన్ని రూపొందించబోతున్నట్లు వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. ఐతే ఏదైనా ఒరిజినల్ స్టోరీతోనే అతను నాగ్‌తో సినిమా తీస్తాడని అనుకున్నారు. కానీ అతను చేయబోయేది రీమేక్ అని వార్తలు వస్తున్నాయి.తమిళంలో హిట్ అయిన 'అయోత్తి' అనే సినిమాను నాగ్ హీరోగా కార్తీక్ రీమేక్ చేయబోతున్నట్లు జోరుగా వార్తలు వస్తున్నాయి. ఐతే ఈ రీమేక్ నాగ్‌కు కరెక్టేనా అని అభిమానులు చర్చించుకుంటున్నారు. కార్తీక్ దర్శకత్వంలో నాగ్ చేయబోయేది ఆయనకు ల్యాండ్ మార్క్ ఫిలిం కావడం గమనార్హం. ఇది ఆయనకు 100వ సినిమా కాబోతోంది. అలాంటి మైల్ స్టోన్ మూవీ చాలా స్పెషల్‌గా ఉండాలని అభిమానులు కోరుకుంటారు. హీరోయిజం బాగా ఉన్న మాస్ మూవీ అయితే బాగుంటుందని అనుకుంటారు. కానీ 'అయోత్తి' ఆ టైపు సినిమా కాదు. ఇది స్టార్ ఇమేజ్ ఉన్న హీరో చేయదగ్గ కథే కాదు. 'అయోత్తి' కథ గురించి సింపుల్‌గా చెప్పుకుంటే.. నార్త్ ఇండియా నుంచి ఒక ఫ్యామిలీ తమిళనాడు పర్యటనకు వస్తుంది.

# విలక్షణ హీరోని వృథా చేసుకున్నారు



రాజ్ కుమార్ రావుకు ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన గౌరవం ఉంది. విలక్షణమైన కథలను ఎంచుకుని రొటీన్ కి దూరంగా ఉంటాడని విమర్శకులు సైతం మెచ్చుకుంటారు. గత ఏడాది శ్రీకాంత్ లో అంధ వ్యాపారవేత్తగా అద్భుతంగా నటించడం చూశాం. దీనికి జాతీయ అవార్డు వస్తుందనే అంచనాలు బలంగా ఉన్నాయి. అంతకు ముందు న్యూటన్ లాంటి డిఫరెంట్ మూవీస్ చేసిన ఎక్స్ పీరియన్స్ తనకు నటన పరంగా ఎన్నో మెట్లు పైకెక్కించింది. హిట్ ది ఫస్ట్ కేస్ ని హిందీలో రీమేక్ చేయాలనుకున్నప్పుడు దర్శకుడు శైలేష్ కొలను, నిర్మాతలు అల్లు అరవింద్ దిల్ రాజులకు తట్టిన మొదటి ఆప్షన్ రాజ్ కుమార్ రావే. అది బాక్సాఫీస్ దగ్గర ఆడకపోవడం వేరే విషయం. తాజాగా అతను మాలిక్ గా థియేటర్లలో అడుగు పెట్టాడు. ట్రైలర్ గట్రా చూసి ఇదేదో మాంచి కమర్షియల్ యాక్షన్ ఎంటర్ టైనరని బయ్యర్లు వసూళ్ల మీద నమ్మకం పెట్టుకున్నారు. తీరా చూస్తే ఎప్పుడో అరిగిపోయిన పాత చింతకాయ పచ్చడి గ్యాంగ్ స్టర్ల కథలన్నీ కలిపి దానికి మాలిక్ అనే పేరు పెట్టి జనం మీదకు వదిలాడు దర్శకుడు పులకిత్. దుర్మార్గుల వల్ల తండ్రి చనిపోతే దీపక్ అనే యువకుడు ఆయుధం పట్టి మాలిక్ గా మారతాడు. అలహాబాద్ ని తన కంట్రోల్ లోకి తెచ్చుకున్నాక శత్రువులు అతన్ని లేపేయాలని చూస్తారు. తర్వాత ఏం జరుగుతుందో ఈజీగా గెస్ చేయొచ్చు. బాషా, కెజిఎఫ్, పుష్ప, యానిమల్ తదితర సినిమాలను ఇన్స్ పిరేషన్ గా తీసుకున్న పులకిత్ తాను ఎంత అవుట్ డేటెడ్ కంటెంట్ రాసుకున్నాడో స్క్రిప్ట్ దశలోనే గుర్తించి ఉంటే బాగుండేది. రొటీన్ వద్దని నిర్మొహమాటంగా జనం చెబుతున్నా సరే ఇలాంటి మాలిక్ లను కోట్లు ఖర్చు పెట్టి ఎందుకు తీస్తారో అర్థం కాదు.

## చట్టం ఎవరికి చుట్టం కాదు చూస్తూ ఊరుకోదు..

**విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దురుసుగా ప్రవర్తించినందుకే పూదరిని అరెస్టు చేశారు ..**

**పార్టీ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్**



**మంథని( ప్రశ్న న్యూస్)** పుట్ట మధు నీ రాజకీయ ఉనికి కోసం మంత్రి శ్రీధర్ బాబు శీను బాబులపై తప్పు ఆరోపణ చేస్తే ఇకపై సహించేది లేదని హెచ్చరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం మంథని పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. చట్టాలు ఎవరికి చుట్టాలు కావాని భారత రాజ్యాంగం ప్రకారం చట్టం తన పని తను చేసుకు పోతుందని విధి నిర్వహణలో ఉన్న పోలీసు వారిపై దురుసుగా ప్రవర్తించిన టిఆర్ఎస్ నాయకుడు పూదరి సత్యనారాయణ గౌడ్ ను చట్ట ప్రకారం అదుపులోకి తీసుకుని మంథని కోర్ట్ జడ్జి ముందు హాజరపరిచారని అన్నారు. ఈ అవకాశాన్ని రాజకీయంగా ప్రజల్లో ఉనికి కోల్పోతున్న పుట్ట మధు ప్రెస్ మీట్ లు పెట్టి మా నాయకుడు రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును ఏకవచనంతో మాట్లాడుతూ తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రభుత్వ కార్యాలయాలకు కాంగ్రెస్ పార్టీ బోర్డు పెడతానని చెప్పడం ఆయన మాటల్లోనే ఆయన ఇంత విజ్ఞానవంతుడో ప్రజలకు అర్థమవుతుందని గతంలో ఇదే మాదిరిగా ఎస్పై కి కాంగ్రెస్ కండువా కప్పి జైలుకు వెళ్లిన పుట్ట మధు గతాన్ని గుర్తు చేసుకోవాలని హితవు పలికారు . ఈ ప్రాంతం నుండి ఐదుసార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న మా నాయకుని పై ప్రత్యేకగా విమర్శించడం సరికాదన్నారు.నాయకుడంటే ప్రజా సమస్యలపై అభివృద్ధిపై ప్రజల్లో మంచి పేరు తెచ్చుకుని ఈ ప్రాంతం నుండి ప్రజల ఓట్లతో ఎన్నుకోబడ్డ ప్రజా నాయకుడిపై విమర్శలు చేస్తే ఇకపై సహించేది లేదని హెచ్చరించారు ఈ సమావేశంలో మంతిని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాజీ సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్ మాజీ ఎంపీపీ కొండా శంకర్, మంథని సత్యంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన సంపార్జనకు ఎడ్యుకేషనల్ టూరు విద్యార్థులకు బంగారు బాటలు వేస్తుంది..



మంథని( ప్రశ్న న్యూస్)మంథని మండల పరిధిలోని జడ్.పి.హెచ్.ఎస్ ఎక్లాస్పూర్ పాఠశాల విద్యార్థుల ఇండస్ట్రియల్ టూర్ ఇండస్ట్రియల్ టూర్ లో భాగంగా ఈరోజు ఎగ్లాస్పూర్ విద్యార్థిని విద్యార్థులు ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు ఉపాధ్యాయుల తో కలిసి మంచిర్యాల జిల్లాలో ఉన్నటువంటి జైపూర్ పవర్ ప్లాంట్ ను సందర్శించడం జరిగింది. ఈ విజిట్ లో విద్యార్థిని విద్యార్థులకు పవర్ ప్లాంట్ సిబ్బంది పవర్ ఎలా జనరేషన్ అవుతుంది. వాటర్ స్టీమింగ్ ,అదేవిధంగా బొగ్గు ఏ విధంగా వాటర్ ను వేడి చేస్తుంది. వేడి అయినటువంటి వాటర్ నుండి వచ్చేటటువంటి స్టీమ్ ద్వారా ఆ మిషన్ రన్ అయినప్పుడు పవర్ ఏ విధంగా జనరేట్ అవుతుంది అనే అంశాలను వివరించడం జరిగింది. విజ్ఞానం ఎవరి సొత్తు కాదు జ్ఞాన సంపార్జన విద్యార్థి దశలోనే అలవడితే దేశం పాత్ర సాంకేతికంగా అభివృద్ధి చెందుతుంది. అని ఉపాధ్యాయులు ముందుచూపుతో విద్యార్థి దశలోనే ఇలాంటి టూర్లు చేపడితే విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని కొనియాడారు ప్రధానోపాధ్యాయురాలు ఎం. జ్యోతి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సంతోష్ ,డాక్టర్ దొమ్మటి రవి, మంథని రాజశేఖర్, ములకల రాజశేఖర్, మంజుల, అనిత ధనుంజ య్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఇరుకు రహదారికి ఇరువైపుల ఇసుక లారీల నిలుపుదల..

**ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక లేదంటున్నారు మానేరు ఇసుకను తరలించకుపోతున్నా రూ ..**

**ఇసుక లారీలతో ప్రమాదాలు జరిగి చనిపోతే పట్టించుకునే వారే కరువైపోయినారు..**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండలం అడవి సోమన్ పల్లి ప్రధాన రహదారిగా కాకుండా ఇసుక లారీల అడ్డగా కనిపిస్తుంది ప్రయాణికులకు సౌకర్యవంతమైన రవాణా కోసం నిర్మించిన ప్రధాన రోడ్డు మార్గాన్ని ఇసుక లారీలు అమాంతంగా ఆక్రమించాయి బట్టుపల్లి, అడవి నాగేపల్లి గ్రామం నుంచి మొదలుకొని అడవి సోమనపల్లి మానేరు తీరం వరకు మానేరు నుంచి ఇసుక రవాణా పల్లెల్లో అగాధం సృష్టిస్తుంది ఇసుక రవాణాతో రోడ్లు ధ్వంసమై ప్రజా జీవనం అస్తవ్యస్తంగా మారుతుంది అధిక లోడు లారీలతో ఈ మధ్యకాలంలో అనేక ప్రమాదాలు జరిగినప్పటికిని ఇసుక తోడే కాంట్రాక్టర్ల తీరు మారడం లేదు కాంట్రాక్టర్ లేని సమయంలో సూపర్వైజర్ సైతం సూపర్ స్టార్ ల లారీలను తిప్పుతున్నాడు మారుమూల పల్లెల్లో ఇందిరమ్మ ఇండ్ల పైలెట్ ప్రాజెక్టుకు ఇసుక లేక ఇల్లు కట్టలేని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అవస్థలు పడుతున్న తరుణంలో మానేరులోని ఇసుకను మాత్రం తరలించకపోతున్నారు గతంలో పెద్దపెల్లి జిల్లాలోని 23 ఇసుక రీచుల్లో కోటిన్నరకు పైగా మెట్రిక్ టన్నుల ఇసుకను తరలించకపోయారని అనుమతికి మించి ఇసుకను తరలించకపోవడమే కాకుండా అనేక ప్రమాదాలు కూడా జరిగాయని ప్రమాదం చేస్తున్నారు పారితోషకం ఇచ్చి సరిపెట్టుకుంటున్నారు అనే విమర్శలు కూడా కాంట్రాక్టర్లపై ఉన్నాయని ఏది ఏమైనాప్పటికిని రహదారికి ఇరువైపులా లారీలను నిలుపుదల చేయడం వలన వాహనదారుల ప్రయాణానికి ఇబ్బందికరంగా ఉంటుందని మూలమలుపులు ఏర్పడకుండా లారీలు అడ్డుగా పెడుతున్నారని ఇసుక లారీలను రోడ్డు కిరువైపులా నిలుపుదల చేయకుండా సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనియెడల ఆయా గ్రామ ప్రజలను కలుపుకొని మానేరు ఇసుకను తరలించకుండా లారీలను అడ్డుకుంటామని అప్పుడు రావు లారీలే ఇప్పుడు రావు లారీలే రోడ్డు కిరువైపులా నిలుపుదల చేస్తున్నారని లారీల నిలుపుదల వలన వాహనదారులకు మరిన్ని ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# జనసేన కోట వినుత డ్రైవర్ హత్య ఏ పార్టీకి సంబంధం లేదు బొజ్జల సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కోట వినుత పై వచ్చిన అభియోగాలపై శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జలసుధీర్ రెడ్డి పట్టణంలోని పంచాయతీరాజ్ అతిథి గృహంలో పత్రికా సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బొజ్జలసుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ కోట వినుత, చంద్రబాబు వద్ద డ్రైవర్ గా పని చేస్తున్న. శ్రీనివాసులు అలియాస్ రాయుడు అనే వ్యక్తి హత్యకు గురవడంతో అందుకు సంబంధించి కోటా వినుత అతని భర్త కోటా చంద్రశేఖర్ తోపాటు మరో ముగ్గురునీ అరెస్టు చేసినట్లు చెన్నై పోలీసులు తెలిపారు అన్నారు. శ్రీనివాసులు హత్యకు గురికావడం చాలా బాధాకరమైన విషయం అన్నారు.కోటవినుత వద్ద పనిచేస్తున్న యువకుడు చనిపోవడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కోట వినుతను జనసేన పార్టీ నుండి సస్పెన్షన్ చేశారని సమాచారం వచ్చినట్లు ఆయన తెలిపారు. అనంతరం వారి కుటుంబం పై సానుభూతి వ్యక్తం చేశారు.కొంతమంది వ్యక్తులు చెన్నైలో రెండు



వాహనాలలో మృతదేహాన్ని తరలించారని పోలీసులు నుండి తనకు సమాచారం వచ్చిందని తెలిపారు.కానీ ప్రతిపక్ష పార్టీలు వీటిని శవ రాజకీయాలు చేయడానికి చూస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వంలో బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీ ఎప్పుడు కలిసిమెలిసి ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు.రాయుడు హత్యకు పార్టీలకు ఎటువంటి



సంబంధం లేదని ఈ హత్య చేసిన వారిని పోలీసులు విచారించి కఠినంగా శిక్షిస్తారని తెలియజేశారు. మద్రాసు నుంచి సాయంత్రం శ్రీనివాసులు మృతదేహం శ్రీకాళహస్తికి వస్తుందని ఆ యువకుని. అంతక్రియలు తానే స్వయంగా పాల్గొని తెలియజేశారు.తదుపరి విచారణ తర్వాత పూర్తి సమాచారం తెలుసుకుని పత్రికా సోదరులకు తెలియజేస్తారని తెలిపారు.

## ముక్కంటేశ్వరుని దర్శించుకున్న మాజీ స్పీకర్, యనమల రామకృష్ణుడు,తుని ఎమ్మెల్యే దివ్య



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న మాజీ స్పీకర్,యనమల రామకృష్ణుడు,తుని ఎమ్మెల్యే దివ్య, శ్రీకాళహస్తిలో మాజీ స్పీకర్, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు , ఆయన కుమార్తె తుని ఎమ్మెల్యే దివ్య కుటుంబ సభ్యులతో జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు.స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దేవస్థానం అధికారులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేయించారు.అనంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో వేద పండితులచే ఆశీర్వచన ఇప్పించి,స్వామి అమ్మవారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గతంలో కంటే శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం స్థానిక ఎమ్మెల్యే చొరవతో అభివృద్ధి పదంలో ముందుకెళుతుందన్నారు. రాష్ట్ర దశా దిశా మార్చాల్సిన యువత చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారన్నారు. అందువల్ల యువత తగ్గిపోతున్నారు వయోవృద్ధులు పెరుగుతున్నారన్నారు. దీనివల్ల ప్రభుత్వ ఆదాయంపై ప్రభావం చూపుతుందన్నారు. యువత, ప్రజలు సన్మార్గంలో నడవడం వల్ల, భక్తి ప్రపత్తులతో మెలగడం వల్ల భవిష్యత్తులో రాష్ట్ర ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు,టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్,తొట్టంబేడు మండల అధ్యక్షుడు రావిళ్ల మునిరాజ నాయుడు, కన్నలి ప్రతాప్ రెడ్డి, చెంచయ్య నాయుడు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సుబ్బయ్య,కాసరం రమేష్,ఢిల్లీ బాబు నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న మంత్రి కొల్లు రవీంద్ర కుటుంబ సభ్యులు



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తిలో జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వరుని కుటుంబ సభ్యులతో కలిసి ఎక్సైజ్, మైన్స్ అండ్ జియాలజీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర శనివారం దర్శించుకున్నారు.స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి వారికి పూర్ణకుంభ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేయించారు. అనంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో వేద పండితుల చేత ఆశీర్వాదం చేయించి, స్వామి అమ్మవారి చిత్రపటాన్ని,యుద్ధ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల దాహార్తి తీర్చిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తిలో సుపరిపాలలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 32 వ వార్డులో సంస్కృత పాఠశాలలో ఆవరణలో ఉన్న గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానిక నీటి సమస్య ఎక్కువగా ఉందని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి వెంటనే విద్యార్థులు దాహార్తి తీర్చాలని హుకుం జారీ చేశారు. దీంతో మున్సిపల్ అధికారులు,సిబ్బంది శనివారం మున్సిపల్ కొళాయిని ఏర్పాటు చేశారు.దీంతో ఉపాధ్యాయులు విద్యార్థులు స్థానిక ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్, టౌన్ బ్యాంక్ మాజీ సభ్యుడు పోలూరు శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ నాయకుడు షాబుద్దీన్, మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది ముని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 179వ జ్ఞానమాల ముఖ్య అతిథులుగా సీఐ కీసర ఇన్స్పెక్టర్ కె శ్రీనివాస్ ఆహ్వానం



కీసర ( ప్రశ్న న్యూస్) కీసర మండలం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జులై 12, 2025 ఆదివారం నాడు ఉదయం 9 గంటలకు 179 వ వారం జ్ఞానమల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి ఐ కీసర ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె శ్రీనివాస్ ను ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు, మహిళలు, రాజకీయ నాయకులు, యువత, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంతో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మనం ఇచ్చే నివాళి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గోధుమకుంట మాజీ ఎంపిటిసి మంచాల పెంటయ్య , కీసర మండల అంబేద్కర్ సంఘం కోశాధికారి కానుకుంట శ్యామ్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంకు ఆహ్వానించినవారు కొమ్ము సుదర్శన్, కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు, తుడుం శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి.

## బీసీ హక్కుల కోసం సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బీసీ విద్యార్థి సంఘం నేతలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బొల్లేపల్లి, స్వామి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ఆర్డినెన్స్ పై సీఎం రేవంత్ రెడ్డితో చర్చించారు. బీసీ హక్కుల సాధన కోసం తీసుకోవలసిన తదుపరి చర్యల పై కూడా ఈ సమావేశంలో కీలకంగా మంతనాలు జరిపినట్లు బొల్లెపల్లి స్వామి గౌడ్ తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సామాజిక విప్లవానికి నాంది

**- పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్**



అంబర్ పేట (ప్రశ్న న్యూస్) బీసీ రిజర్వేషన్లు 42 శాతంతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విప్లవాత్మక అడుగని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.అంబర్ పేట్ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శిగా తోలుపునూరి కృష్ణగౌడ్ ఎన్నికైన సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రివర్గ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలు కోసం ప్రభుత్వం ఆర్డినెన్స్ తేవడానికి నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం సామాజిక విప్లవానికి నాంది అని తెలిపారు. జనాభా ప్రతిపాదిక ప్రకారం రిజర్వేషన్లు పెంచడంపై హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నాగభూషణం, శ్రీమంత్ గిరి తదితరులు పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ అధికారులు పోలీసుల పై చేస్తున్న ఆరోపణలు నిజమా.?

- అక్రమ నిర్మాణాలను కూల్చేందుకు పోలీసులు బందోబస్తు ఇవ్వరా.?
- అక్రమ నిర్మాణాలపై అధికారుల మాటలే వేరయా
- జిహెచ్ఎంసి, పోలీస్ శాఖ అధికారుల మధ్య సమన్వయం లేదా.?
- పోలీసుల పేరు చెప్పి తప్పించుకుంటున్నారా లేకుంటే పోలీసులే సహకరిస్తా లేరా.?
- బందోబస్తు ఇవ్వడం లేదంటూ నెలల కొద్ది కాలక్షేపం చేస్తున్న జిహెచ్ఎంసి అధికారులు
- పోలీసు శాఖలో సిబ్బంది, అధికారుల కొరత ఉందా.? అడగగానే బందోబస్తు ఎందుకు ఇవ్వరు.?
- పోలీస్ స్టేషన్ లలో ఎస్ హెచ్ ఓ ల నిర్లక్ష్యమా.? కమిషనర్ దృష్టి సారించేనా.?

**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తే తక్షణమే వాటిపై చర్యలు తీసుకోవాలని ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని అక్రమ నిర్మాణాలకు కూల్చివేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు వాటిపై చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. హైకోర్టు ఆదేశాలను కూడా మున్సిపల్ శాఖ కమిషనర్ ఉన్నత అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో అక్రమ నిర్మాణాలకు కొదవలేదని ఎమ్మెల్యేలు కార్పొరేటర్లు లోకల్ నాయకుల అండదండలతో టౌన్ ప్లానింగ్ అధికారులకు కావలసినది ముట్ట చెప్పి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. స్థానికులు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం కోర్టులో కేసు వేసి అక్రమ నిర్మాణాలను తొలగించమని కోర్టు ఆదేశం జారీ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులకు పోలీసు అధికారులు సహకరించడం లేదని అడగగానే బందోబస్తు ఇవ్వకుండా నెలల కొద్ది కాలక్షేపం చేస్తున్నారని టౌన్ ప్లానింగ్ అధికారులు ఆరోపణలు చేయడం నిజమా.? మరి దీనిపై పోలీసు శాఖ ఉన్నత అధికారులు ఎందుకు స్పందించడం లేదు. గ్రేటర్ హైదరాబాదులో ఏ కార్యక్రమం జరిగిన బందోబస్తుతో పోలీసులు బలగాలు కనిపిస్తాయని కానీ హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయడంలో జిహెచ్ఎంసి అధికారులు, పోలీసులు ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అర్థం కాని పరిస్థితి. అక్రమ నిర్మాణాలను కూల్చివేతలకు జిహెచ్ఎంసి అధికారులు పోలీసుల పేరు చెప్పి తప్పించుకుంటున్నారా లేక నిజానికి పోలీసులు బందోబస్తు ఇవ్వకుండా జిహెచ్ఎంసి అధికారులకు సహకరించడం లేదా అన్నది అయోమయంగా మారింది. కూల్చివేతలకు బందోబస్తు ఇవ్వద్దని పోలీసులపై రాజకీయ నాయకుల ఒత్తిళ్లు కారణమా.? పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు జారీ చేసిన జోనల్ కమిషనర్లు డిప్యూటీ కమిషనర్లు పట్టించుకోవడంలేదని వీళ్ళ నిర్లక్ష్యంతోనే జిహెచ్ఎంసి పరిధిలో అక్రమ నిర్మాణాలు భారీగా వెలుస్తున్నాయి. పోలీసులు సహకరించడం లేదని టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది చెప్పడం విడ్డూరంగా ఉందని, గ్రేటర్ హైదరాబాదులో పోలీసులకు కొదవలేదని ఎక్కడ అన్యాయం అక్రమం జరిగినా పోలీసులు వాటిపై చర్యలు తీసుకోవడంలో ముందుంటున్నారు అలాంటిది అక్రమ నిర్మాణాలకుల్చివేతకు నలుగురు సిబ్బందిని ఇవ్వడం లేదన్న ఆరోపణలు ఎంతవరకు సమంజసము పోలీసు బాసులకే తెలియాలి. గ్రేటర్ హైదరాబాదులో అక్రమ నిర్మాణదారులు టౌన్ ప్లానింగ్ అధికారులకు కాసులు ముట్ట చెప్పడంతో అలాంటి వారిపై చర్యలు తీసుకోకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు కాలయాపన చేస్తున్నారని, ఉన్నతాధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని టౌన్ ప్లానింగ్ అధికారులను ప్రశ్నిస్తే పోలీస్ సిబ్బంది మాకు సహకరిస్తాలేరని బందోబస్తు ఇవ్వడం లేదని ఉన్నత అధికారులకు తెలిపినప్పుడు ఉన్నత అధికారులు పోలీసు శాఖ ఉన్నత అధికారుల దృష్టికి ఎందుకు తీసుకుపోవడం లేదు. అలాంటి అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, గ్రేటర్ హైదరాబాదులో అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలికే అధికారులకు ప్రమోషన్లను ఇవ్వకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లక్షలలో ప్రభుత్వం ఇచ్చే జీతాలు టౌన్ ప్లానింగ్ అధికారులకు సరిపోవటం లేదా.? టౌన్ ప్లానింగ్ విభాగంలో ఒక్కొక్క చైన్ మెన్ కోట్లకు పడగలేతారు అనడంలో అతిశయోక్తి లేదు. అక్రమ నిర్మాణాల వసూళ్ల కోసం టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రైవేట్ సిబ్బందిని ఏర్పాటు చేసుకొని వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వచ్చిన అలాంటి వారిపై జోనల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి కమిషనర్ చర్యలు తీసుకోకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వమిచ్చే జీతాల కంటే అక్రమ నిర్మాణదారులు ఇచ్చే సంపదే టౌన్ ప్లానింగ్ అధికారులకు, సిబ్బందికి కోట్లల్లో ఉండడంతో అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతున్నారని అక్రమ నిర్మాణదారుల వద్ద తీసుకున్న సొమ్ముకు కాపలాగా ఉండడానికే అక్రమ నిర్మాణాలను కూల్చకుండా కాపాడుతున్నారు. మున్సిపల్ అధికారులకు ఎస్ హెచ్ ఓ లు సహకరించడం లేదని తెలుపుతున్నారని, పోలీసు ఉన్నతాధికారులు విచారణ జరిపి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకునే విధంగా మున్సిపల్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాంటి అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకునే విధంగా ఆదేశాలు జారీ చేయాలని అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్న రాజకీయ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పాలని, ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ అక్రమ నిర్మాణదారులు బిల్డర్లు ఇచ్చే సొమ్ముతో టౌన్ ప్లానింగ్ అధికారులు కోట్లు సంపాదిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వమిచ్చే జీతాలు తీసుకొని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించే అధికారులపై ఏసీబీ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజారోగ్యానికి పొంచి ఉన్న పావురాల ముప్పు

- శ్వాసకోశ వ్యాధులకు మూలం పావురాలు
- ఆహారం, పొదిగేందుకు అనుకూలమైన స్థలంతో పెరుగుతున్న పావురాల సంఖ్య
- పావురాల రెట్ట, రెక్కల్లో ఉండే వైరస్, బాక్టీరియా చాలా ప్రమాధకరం
- ఎస్ ఆర్ నగర్ ప్రధాన రహదారిపై పావురాల గుంపు
- పావురాలతో ట్రాఫిక్ తో పాటు అనారోగ్య సమస్యలు
- పావురాలతో ఇబ్బందలకు గురవుచున్న మెట్రోరైల్ పైలట్లు
- అక్రమంగా వెలసిన దాణా దుకాణాలను మూయించాలి
- మేయర్, కమిషనర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలి







**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పక్షుల్లో పావురాలు ఎంతో తెలివైనవి. గత వందల సంవత్సరాల క్రితమే సమాచారం చేరవేసేందుకు మన పూర్వీకులు పావురాలను ఉపయోగించారు. పావురాలు మనం ఊహించిన దానికంటే ఎంతో తెలివైనవేగాక, శిక్షణ ఇస్తే ఏ విషయానైన వేగంగా నేర్చుకోగలవని పలు పరిశోధనలతో తెలుస్తుంది.అయితే పావురాల వల్ల అనేక ఆనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాధం పోంచి ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వాటి రెట్టతో పలు రకాల వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంది. పావురాల రెట్టలో ఉండే బ్యాక్టీరియా, వైరస్‌ల వల్ల మనుషులకు శ్వాసకోశ సమస్యలు, అలెర్జీలు, చర్మ వ్యాధులతో పాటు ఇతర అంటు వ్యాధులు సోకే ప్రమాధం ఉంది.

### శ్వాసకోశ సమస్యలు - అలెర్జీలు..

పావురాల రెట్టలో ఉండే వైరస్, బాక్టీరియాతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, దగ్గు, ఆయాసం వంటి పలు అనారోగ్య సమస్యలు సోకవచ్చు. ముఖ్యంగా హిస్టోప్లాస్మోసిస్, క్రిప్టోకోకోసిస్ వంటి శిలీంధ్ర వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. పావురాల రెట్ట, ఈకలు అలెర్జీకి కారకాలుగా పనిచేస్తాయి, దీని వల్ల చర్మం దురద, దద్దుర్లు, ముక్కు కారడం వంటి లక్షణాలతో శ్వాసకోశ వ్యవస్థను ప్రభావితం చేస్తుందని వైద్యులు తెలుపుచున్నారు. అలాగే బ్యాక్టీరియాతో సోకే సాల్మోనెలోసిస్ అనే వ్యాధితో విరేచనాలు, వాంతులు జ్వరం వంటి అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం పొంచి ఉంది. ఇవే కాక పావురాలతో మరికొన్ని వ్యాధులు కూడా వ్యాపించే ప్రమాదం ఉంది. పావురాలతో దూరంగా ఉండటం, వాటి రెట్టను జాగ్రత్తగా తొలగించి ఆప్రదేశాన్ని శుభ్రంగా ఉంచడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఈ వ్యాధులను నివారించుకోవచ్చు పావురాల ద్వారా వ్యాధులు చాలా వేగంగా వ్యాప్తి చెందుతాయి. పావురాల వ్యర్థాలు ఎంతో ప్రమాదకరమైనవి వీటిలో యూరిక్ యాసిడ్, అమ్మోనియా అధికంగా ఉండే కారణంగా వ్యర్థాలు ఉన్న చోట విపరీతంగా హానికరమైన బ్యాక్టీరియా ఫంగస్ ఏర్పడే అవకాశం ఉంటుంది.

### పావురాల వ్యర్థాలతో శ్వాసకోశ వ్యాధులు

పావురాల రెట్ట మనుషుల ఊపిరితిత్తుల కణజాలం గట్టి పడటానికి దారితీసే ఫంగస్‌ను కలిగి ఉంటుంది రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వ్యక్తులు వీటి వల్ల ఎక్కువగా ప్రభావితం అవుతారు. జనాలు నివాసముండే పరిసరాలలో పావురాలు ఆవాసం ఏర్పాటు చేసుకుంటే అక్కడ నివసించే ప్రజల ఆరోగ్యం సమస్యలలో పడ్డట్టే. ఎందుకంటే పావురాల రెట్ట, వ్యర్థాలు ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాన్నే చూపిస్తుంది. ఇప్పటికే హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని అనేక నగరాల్లో పావురాల కారణంగా అనేక మంది శ్వాసకోస సమస్యల బారిన పడి చివరకు ప్రాణాలు కోల్పోతున్నారు. పావురాలు సాధారణంగా ఇంటి పైకప్పులపై విసర్జిస్తాయి. అది నేలపై పడితే మట్టిలో కలిసిపోయి మొక్కలకు ఎరువుగా మారే అవకాశం ఉంటుంది. కాని ఇంటి పై కప్పుపై, కిటికీల్లో రెట్ట వేయటం వల్ల ఆ రెట్టల్లోని వైరస్, బాక్టీరియా వివిధ మార్గాల ద్వార ప్రజల శరీరంలోకి చేరే అవకాశం ఉంది. ఇలా చేరిన వైరస్ మనుషుల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుందని వైద్యానిపుణులు హెచ్చరిస్తున్నారు. సాధారణంగా ఎలుకలు ఎలా అయితే మనుషుల ఆరోగ్యానికి హాని కలుగజేస్తాయో అలాగే పావురాల నుంచి కూడా ముప్పు పొంచి ఉందని నిపుణులు పేర్కొన్నారు. పావురాలు వదిలే రెట్టల్లో ఎసిడిక్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. వాతావరణంలో ఇది వేగంగా కలిసిపోయి ఆస్తమాతో భాద పడేవారికి ప్రాణాంతకంగా మారుతుంది. పావురాలకు ఆహారం వేయడం మంచిదే కానీ, ఇవి ఎక్కువ సంఖ్యలో ఉన్న ప్రాంతాల్లో జనాలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఊపిరితిత్తుల జబ్బులున్న వారు వీటికి దూరంగా ఉండడమే మంచిది. పావురాల పెంపకం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన పెరిగేలా అప్రమత్తం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

### పావురాల దాణా కొట్లను మూయించాలి..

నగరంలో పావురాల బెడద చాలా తీవ్రంగా ఉంది. ముఖ్యంగా సంజీవరెడ్డి నగర్ (ఎస్.ఆర్.నగర్) ప్రధాన రహదారిపై వందల కొద్ది పావురాలు ఆవాసం ఏర్పాటు చేసుకోవడంతో రోడ్డుపై ప్రయాణించే వాహణదారులు, పాధాచారులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఎస్ ఆర్ నగర్ ప్రధాన రహదారిపై ప్రభుత్వ చాతి ఆస్పత్రి సమీపంలో పెద్ద సంఖ్యలో పావురాల గుంపు రోడ్డుపై తిష్టా వేయడంతో దీనిని ఆసరాగా చేసుకొని పావురాలకు వేసే దాణా కొట్లు పుట్టుకు రావడంతో రోడ్డుపై వెళ్లెవారు ఇక్కడ తమ వాహణాలను ఆపుకొని పావురాలకు దాణా వేస్తుండడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడడమేకాక ప్రతి రోజు 3–5 వరకు పావురాలు వాహణాల క్రింద పడి చనిపోతున్నాయి. అలాగే రోడ్డు మధ్య నుండి వెళ్ళే మెట్రో రైల్ ట్రాక్ పై ఉన్న విద్యుత్ వైర్లపై వాలడంలో మెట్రో రైల్ పైలెట్లకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఇక ముఖ్య విషయమేమంటే శ్వాసకోశ వ్యాధులకు మూలమైన పావురాలు ప్రభుత్వ చాతి ఆస్పత్రి ముందే అనారోగ్య సమస్యలను సృష్టిస్తుండడం గమనార్హం. ఏదిఏమైనా జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, కమీషనర్. ఆర్.వి కర్ణన్ ప్రత్యేక చోరవ తీసుకొని ఈ ప్రాంతంలో అక్రమంగా వెలిసిన దాణా దుఖాణాలను మూయించి పావురాల బెడద నుండి విముక్తి కల్పించాలని ప్రజలు కోరుచున్నారు.

# ఒరిజినల్ పాస్ లా.? నకిలీ పాస్ లా.?

- ఉజ్జయిని మహంకాళి జాతరలో రెండు రకాల పాసులపై గందరగోళం
- సీరియల్ నెంబర్, మోనోగ్రామ్ లేనిపాసులు ప్రత్యక్ష
- దేవాదాయ శాఖ మోనోగ్రామ్, సీరియల్ నెంబర్ లేని పాసులను ఎందుకు జారీ చేసింది
- నకిలీ పాసులతో భక్తులు వస్తే అధికారులు గుర్తిస్తే పరిస్థితి ఏమిటి.?




**సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండగ అంటే ఎంతో ప్రత్యేకత అందులో సికింద్రాబాద్ ఉజ్జయిని అమ్మవారికి బోనాల సమర్పించడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్, రాష్ట్ర మంత్రులు, ఉన్నత అధికారులు రావడం అనవాయితీ అయితే కొంతమంది రాజకీయ నాయకులకు అధికారులకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పాసులను అందిస్తారు. అయితే ఈ సంవత్సరం కొంతమంది భక్తులు ఆలయ కమిటీ సభ్యుల నుండి బయట రాజకీయాల నాయకుల దగ్గర నుండి పాసులని సేకరించి పాస్ లను పక్కనపెట్టి పరిశీలిస్తే పాస్ లలో చాలా వ్యత్యాసం వచ్చిందని ఆలయ కమిటీ సభ్యులు ఇచ్చిన పాసులలో సీరియల్ నంబర్, మోనోగ్రామ్ ఉన్నాయని అయితే బయట రాజకీయ నాయకులు ఇచ్చిన పాసులలో మోనోగ్రామ్, సీరియల్ నెంబర్ లేకపోవడంతో తమకు నకిలీ పాసులు ఇచ్చారా.? అన్న సందేహంలోపడ్డారు. ఇలా డూప్లికేట్ పాసులను కొంతమంది ప్రింట్ చేసి తీసుకు వచ్చారా.? లేక దేవాదాయ శాఖ అధికారులు ఇలా మోనోగ్రామ్, సీరియల్ నెంబర్ లేకుండా కొన్ని పాస్ లను జారీ చేశారా.? అన్నదానిపై ఆందోళన నెలకొన్నది. అయితే కొంతమంది దొంగ పాసులు సృష్టించి దర్శనానికి పోవచ్చని దురాశతో చేసి మార్కెట్లో అమ్ముకున్నారా.? అన్న సందేహాలు ఏర్పడ్డాయి. సాక్షాత్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి నిర్వహించే ఉజ్జయిని బోనాల పండుగలో పాస్ ల జారే లలో అవకతవకలు జరిగాయా.? పాసులు అమ్ముకోవడానికి నకిలీవి ప్రింట్ చేశారా.? అన్నదానిపై దేవాదాయ శాఖ అధికారులు వివరణ ఇవ్వాలని అదేవిధంగా ఎవరైనా నకిలీ పాసులను ముద్రించి ఆలయ ప్రతిష్టను దెబ్బతీస్తే వాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఎందుకంటే నకిలీ పాసులు పొందిన భక్తులు దర్శనం కోసం వస్తే దాన్ని అధికారులు గుర్తించి తిరిగి పంపించి వేస్తే గందలగోల పరిస్థితి నెలకొంటుందని ఒకవేళ నకిలీ పాసులు తీస్తే కాంగ్రెస్ ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# సాగునీటి ప్రాజెక్టులకై భూసేకరణను వేగవంతం చెయ్యండి

- పునరావాస పనులను త్వరితగతిన పూర్తి చెయ్యండి
- అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన భూసేకరణ ను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.అదేవిధంగా పునరావాస పనులను త్వరితగతిన పూర్తి చేయలని ఆయన సూచించారు.శనివారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో ఆయన నీటిపారుదల శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్లతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుని చట్టపరమైన, పాలనా పరమైన అంశాలను తక్షణమే పరిష్కరించే విదంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఇటు భూసేకరణ అటు పునరావాస పనులలో జాప్యం లేకుండా సమర్ధవంతంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాల వారిగా ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించిన ఆయన నిర్మాణంలో ఎదురౌతున్న ఆటంకాలను అధిగమించెందుకు అధికార యంత్రాంగం పని చేయాలన్నారు. భూసేకరణలో జరుగుతున్న జాప్యంతో అంచనాలపై ప్రభావం చూపుతూ రెట్టింపవుతుందని పేర్కొన్నారు. భూసేకరణలో ఎదురౌతున్న ఆటంకాలను అధిగమించేందుకు భూములు కోల్పయో రైతులతో సహృద్భావ చర్చలు జరపలన్నారు.నష్టపరిహారం, పునరావాసం వంటి అంశాల పై పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఎక్కడ నిర్లక్ష్యం వహించినా ప్రజావ్యతిరేకతతో పాటు న్యాయపరమైన చిక్కులు ఏర్పడతాయని ,అటువంటి సునిశితమైన అంశాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఉద్బోధించారు. అదేవిధంగా ప్రాజెక్టుల నిర్మాణాలను ఆయన ప్రస్తావిస్తూ ఏజెన్సీ లతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పనులను వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. అదే సమయంలో పాలనా పరమైన అంశాలలో ఎటువంటి పోరాబాట్లకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు.పనులలో అలసత్వం వహిస్తే అంచనాలు పెరుగు తాయన్నారు.పాలమూరు–రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టుల పూర్తికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.వర్షాకాలంలో సంభవిస్తున్న నీటి ప్రవహాలతో రాష్ట్రంలోని జలాశయాలలో పెరుగుతున్న నీటి మట్టాలపై ఆయన ఆరా తీశారు.అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు నీటి మట్టాలను గమనించాలని కోరారు. రాష్ట్రంలోనీ ప్రధాన ప్రాజెక్టుల నిర్మాణాలలో టన్నెల్ నిర్మాణాలు కీలకంగా మరాయని,అటువంటి టన్నెల్ నిర్మాణాలలో అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు గాను తెలంగాణా నీటిపారుదల శాఖలో భారత సైన్యంలో పని చేస్తున్న ఇద్దరు ఇంజినీరింగ్ నిపుణుల ను చేర్చుకోబోతున్నట్లు ఆయన వెల్లడించారు.భారత సేన మాజీ ఇంజినీర్ ఇన్ చీఫ్ జనరల్ హార్పల్ సింగ్ నీటిపారుదల శాఖలో గౌరవ సలహాదారుగా,అంతర్జాతీయ స్థాయిలో టన్నెల్ ఇంజినీరింగ్ నిపుణుడిగా ప్రసిద్ధి చెందిన కల్నల్ పరిక్షిత్ మెహ్రా లు నీటిపారుదల శాఖల్లో చేరుటున్నట్లు ఆయన తెలిపారు.భారతదేశంలో అత్యంత క్లిష్టమైన రోహ్తాంగ్ ,జోజిలా టన్నెల్ నిర్మాణంలో వీరిద్దరూ కీలక పాత్ర పోషించారని ఆయన తెలిపారు. రాజేంద్రనగర్ లోని వాటర్ అండ్ ల్యాండ్ మేనేజ్మెంట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ను మరింత బలోపేతం చెసే విదంగా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. సాగునీటి నిర్వహణలో శిక్షణతో పాటు పరిశోధన కు కీలక కేంద్రంగా ఉందన్నారు.అటువంటి ఇనిస్టిట్యూట్ కు చెందిన భూమి కబ్జాకు గురైందని తక్షణమే సర్వే జరిపి అక్రమ కబ్జాలను తొలగించాలన్నారు.సకాలంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు ప్రజాధనాన్ని సమర్ధవంతంగా సద్వినియోగం చేయడమే ప్రభుత్వ సంకల్పమని వివరించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588